


RNI NO. TELTEL/2014/61071

# జన తెలంగాణ

తెలుగు దిన పత్రిక

PUBLISHED PROM:HYDARABAD,KARIMNAGAR,KAMMAM,V IZAYAWADA,KADAPA,THIRUPATHI

సంపుటి : 14 సంచిక :99 | ఆదివారం ఆగస్ట్ 02, 2026 | ఎడిటర్ - ఆర్. చైతన్య | పేజీలు 6 | వెల-5

## చెరువుల పునరుద్ధరణతో మారుతున్న రూపురేఖలు

### నల్ల చెరువు పునరుద్ధరణపై సీఎం రేవంత్ హర్షం

చెరువుల పునరుజ్జీవంతో రూపురేఖలు మారుతున్న మన హైదరాబాద్‌ను చూడటం ఎంతో సంతృప్తినిచ్చిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. నగరంలోని చెరువులకు జీవం పోస్తూ, భావి తరాలకు మెరుగైన భవిష్యత్తును అంకితం చేస్తున్న హైడ్రా పనితీరును ఆయన అభినందించారు. ఉప్పల్ నల్ల చెరువు పునరుజ్జీవానికి అహర్నిశలు శ్రమించిన హైడ్రా అధికారులకు, సిబ్బందికి సీఎం రేవంత్ రెడ్డి తన హృదయపూర్వక అభినందనలు తెలిపారు. చెరువులను పరిరక్షించడం అంటే కేవలం నీటి వనరులను కాపాడటం మాత్రమే కాదని, అది భావి తరాల భవిష్యత్తును భద్రపరచడమేనని ఆయన స్పష్టం చేశారు. ప్రతి చెరువును కంటికి రెప్పలా కాపాడుకుంటూ.. ప్రతి అంగుళం ప్రజా ఆస్తిని సంరక్షిస్తూ తమ ప్రభుత్వం ముందుకు సాగుతుందని సీఎం చెప్పారు. నగరంలోని జలవనరుల పరిరక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు.



## కొత్త శిఖరాలకు తెలంగాణ ఆర్థికాభివృద్ధి

### తలసరి ఆదాయం రూ.4,18,931కు చేరిక

### సీఎం రేవంత్ రెడ్డి వెల్లడి

తెలంగాణ ఆర్థికాభివృద్ధి కొత్త శిఖరాలను అధిరోహిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. 2025–26 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర తలసరి ఆదాయం రూ.4,18,931కు చేరిందని, గతేడాదితో పోలిస్తే రూ.38,900 పెరిగిందని ఆయన వెల్లడించారు. ఒకే ఏడాదిలో 10.23 శాతం వృద్ధి నమోదు చేయడం తెలంగాణ ఆర్థిక వృద్ధికి నిదర్శనమని అన్నారు. దేశంలో అత్యుత్తమ పనితీరు కనబరిచిన రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటిగా నిలిచిందని పేర్కొంటూ.. పెట్టుబడుల ఆకర్షణ, ఉపాధి కల్పన, పరిశ్రమల అభివృద్ధి, ఆర్థిక వృద్ధి కారణంగానే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని తెలిపారు. విధానపరమైన పాలన, పారదర్శక నిర్ణయాలు, పెట్టుబడులకు అనుకూల వాతావరణం వల్ల తెలంగాణ అభివృద్ధి వేగంగా సాగుతోందని రేవంత్ రెడ్డి అన్నారు. ఈ అభివృద్ధి ఫలాలు ముఖ్యంగా మహిళలు, రైతులు, యువతకు చేరుతున్నాయని ఆయన పేర్కొన్నారు. గత దశాబ్దంలో నెలకొన్న నిరాశను తొలగించి ప్రజల్లో కొత్త ఆశావాదాన్ని నింపామని, తెలంగాణను దేశంలో అభివృద్ధికి ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. రానున్న సంవత్సరాల్లో మరిన్ని పెట్టుబడులు, ఉపాధి అవకాశాలతో తెలంగాణ మరింత పురోగతి సాధిస్తుందని సీఎం ఆశాభావం వ్యక్తం చేశారు.

## 'నాకు 15 ఏళ్లే..

### క్షమించండి మోదీజీ'



"నాకు 15 ఏళ్లే.. మోదీజీ క్షమించండి" అంటూ ఒక బాలిక మాట్లాడిన వీడియో నెట్టింట్లో వైరల్ అవుతోంది. పేపర్‌లీక్‌కు వ్యతిరేకంగా విద్యార్థులు చేసిన నిరసనల్లో భాగంగా ప్రధాని మోదీపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేసినందుకు ఆ బాలికపై కేసు నమోదైన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే ఆమె తన తప్పు తెలుసుకుని క్షమాపణలు చెప్పినట్లు తెలుస్తోంది.

2లో

## సెప్టెంబర్ 15 నుంచి 23 వరకు

### శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు



2లో

## ఆడబిడ్డల థింసా నృత్యం..

### రాష్ట్రానికే గర్వకారణం: చంద్రబాబు



అమరావతి: భోగాపురంలోని అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవం సందర్భంగా ఆడబిడ్డలు ప్రదర్శించిన థింసా నృత్యం రాష్ట్రానికే గర్వకారణమని సీఎం చంద్రబాబు అన్నారు. 13 వేల మందికిపైగా నృత్యం చేసి.. ప్రపంచ రికార్డు నెలకొల్పారని చెప్పారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు. ఈ ప్రదర్శన మన సంప్రదాయాలు, భవిష్యత్ ఆకాంక్షలను చాటి చెప్పిందన్నారు. అద్భుత ప్రదర్శన చేసిన మహిళలు, చిన్నారులకు, వారి గురువులకు ధన్యవాదాలు తెలిపారు. మన వారసత్వం అభివృద్ధి పథంలో వెళ్లడమే నిజమైన ' వికాస్ భీ – విరాసత్ భీ' స్ఫూర్తి అని అన్నారు.

## ధరణి అక్రమాలపై ఉక్కుపాదం

### అక్రమాల బట్టబయలుకు ఫాస్ట్‌ట్రాక్ విచారణ



ధరణి అక్రమాలపై ఉక్కుపాదం మోపుతున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ధరణి నుంచి భూభారతి వరకు లావాదేవీలపై విచారణ జరుపుతున్నట్లు తెలిపారు. పేదల భూములను కాజేసిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. నిషేధిత జాబితాలో కొత్తగా అంగుళం భూమి కూడా చేర్చలేదన్నారు. మరోవైపు భూముల ధరల సవరణతో రిజిస్ట్రేషన్ల ఆదాయం 20శాతం వరకు పెరిగిందని పొంగులేటి తెలిపారు. సచివాలయంలో ఆయన మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడారు.

2లో

**పేదల భూములు కాజేసిన వారిని వదిలిపెట్టం**

**నిషేధిత జాబితాలో కొత్తగా అంగుళం భూమి కూడా చేర్చలేదు**

**భూముల ధరల సవరణతో ఆదాయం 20శాతం వరకు పెరుగుదల**

**త్వరలో అసైన్డ్ భూములపై సమగ్ర విధాన నిర్ణయం**

**కేంద్రం నిధులు ఇవ్వకపోయినా ఇందిరమ్మ ఇళ్ల బిల్లులు చెల్లిస్తాం**

## జాతీయత పరిశీలించిన తర్వాతే విదేశీయుల డిపోర్టేషన్



2లో

దిల్లీ: జాతీయత నిర్ధరించుకున్నాకే విదేశీయులను వారి స్వదేశాలకు డిపోర్ట్ చేస్తామని కేంద్ర ప్రభుత్వం సుప్రీం కోర్టుకు వెల్లడించింది. ఎవరైనా వ్యక్తుల జాతీయతను ధృవీకరించడానికి విదేశాలు అంగీకరించకపోతే వారిని బహిష్కరించడం. సాధ్యం కాదని పేర్కొంది. అస్సాంలో విదేశీయులుగా ప్రకటించిన వ్యక్తులను బహిష్కరించకుండా..

## అత్యవసర చికిత్స కోసం హైదరాబాద్ మెట్రోలో అవయవాల తరలింపు



2లో

## సోషల్ మీడియాతో పాత్ర మరువలేనిది

### బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్



యువతరం కొత్త తరహాలో దిల్లీలో కదం తొక్కిందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. ప్రధాని మోదీ ఎవరితో పెట్టుకోవద్దో వారితోనే పెట్టుకున్నారని చెప్పారు. వాట్సాప్ అంకుల్స్.. ఇన్‌స్టా పిల్లల్లో ఎవరు గెలిచారో చూశాం. అర్ధరాత్రి ప్రధాని మోదీ ఇన్‌స్టాగ్రామ్‌లో వీడియో పోస్టు చేశారు. సోషల్ మీడియా లేకపోతే జవాబుదారీతనం వచ్చేది కాదు. వచ్చే ఎన్నికల్లో 50 శాతంపైగా జెన్‌జీలు ఓట్లు వేయబోతున్నారు. 18 నుంచి 24 ఏళ్ల మధ్య పిల్లలు పేపర్లు, టీవీలు చూడటం లేదు. నేటి యువత న్యూస్‌ను రీల్స్ రూపంలో చూస్తోందని కేటీఆర్ అన్నారు.

2లో

## తెలంగాణలో నామినేటెడ్ పోస్టుల భర్తీ ప్రక్రియ ప్రారంభమైంది: మంత్రి తుమ్మల



హైదరాబాద్: తెలంగాణలో నామినేటెడ్ పోస్టుల భర్తీ ప్రక్రియ ప్రారంభమైందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సీఎం నిర్ణయాలకు అనుగుణంగా నియామకాలు జరుగుతాయన్నారు. ఆశావహులు తమ పేర్లను పీసీసీకి పంపాలని సూచించారు. గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కార్పొరేషన్ ఛైర్మన్ల నియామకాలు త్వరలో చేపడతామన్నారు. వివిధ నామినేటెడ్ పోస్టుల భర్తీని దశలవారీగా పూర్తి చేస్తామని, సహకార సంఘాల పాలకవర్గాల పోస్టులను కూడా భర్తీ చేస్తామని పేర్కొన్నారు.

## రెచ్చగొట్టే వ్యాఖ్యలు, క్రైం బిల్లుపై సెలక్ట్ కమిటీ చర్చ

### విద్వేషపూరిత ప్రసంగాలపై అసెంబ్లీలో బిల్లు: పొన్నం

తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ ఛాంబర్లో సెలక్ట్ కమిటీ సమావేశం శనివారం జరిగింది. సెలక్ట్ కమిటీ చైర్మన్ మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన ఈ భేటీ నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. రెచ్చగొట్టే వ్యాఖ్యలు, క్రైం బిల్లుపై సెలక్ట్ కమిటీ చర్చించింది. అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు ముగిసేలోపు ఓ నివేదికను సమర్పించే దిశగా ఈ కమిటీ కార్యాచరణ రూపొందించనుంది. ఈ సమావేశంలో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, కమిటీ సభ్యులు
దానం నాగేందర్, మధుసూదన్ రెడ్డి, యశస్విని రెడ్డి, కవ్వంపల్లి సత్యనారాయణ, కోవా లక్ష్మి, కూనంనేని సాంబశివరావు, మాణిక్ రావు పాల్గొన్నారు. మరోసారి హేట్ బిల్, స్పీచ్ బిల్లు కాపీలను సభ్యులందరికీ చైర్మన్ పొన్నం ప్రభాకర్ ఇచ్చారు. అనంతరం మంత్రి పొన్నం మీడియాతో మాట్లాడారు. వారం రోజుల్లో మరోసారి తమ కమిటీ సమావేశం కానుందని తెలిపారు.




2లో

జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
ఆదివారం ఆగస్ట్ 02, 2026

# సంపాదకీయం

## ‘సర్’లో సర్వమూ నిరంకుశత్వమే

ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్రతో పాటు తెలంగాణలో మొదలైన ‘సర్’ (ప్రత్యేక సమగ్ర ఓటర్ జాబితా సవరణ) కార్యక్రమం ప్రజల్లో తీవ్ర గందరగోళాన్ని సృష్టిస్తోంది. ఓటర్ కార్డు ఉంది కాబట్టి మా ఓటుకు ఏ ఢోకా లేదని చదువుకున్న మధ్యతరగతి వాళ్ళు, ప్రతిసారీ జరిగినట్లే ఇప్పుడు కూడా ఓటర్ నమోదు జరిగిపోతుందని శ్రామికవర్గ ప్రజలు, అసలిందంతా ముస్లిం ఓటర్లను తీసెయ్యటానికి కాబట్టి మనకేం కాదని ముస్లిమేతరులు భావిస్తున్నారు. ఇప్పటికే బిహార్, బెంగాల్‌లో జరుగుతున్న పరిణామాలను గమనించిన ప్రజలు, ముఖ్యంగా ముస్లిం మైనారిటీలు భయాందోళనలో ఉన్నారు.

గత సంవత్సరం ఎన్నికల సంఘం-- దేశం మొత్తం మీద ఈ ప్రత్యేక సమగ్ర ఓటర్ జాబితా సవరణ చేపడతామని, 2002లో ఇటువంటి ప్రత్యేక సవరణ జాబితా విడుదల చేశామనీ, దాని తర్వాత ఇప్పుడు చేస్తున్నామనీ ప్రకటించింది. వెనక్కి తొంగి చూస్తే, అప్పటి జాబితా తయారీకి ప్రచార ప్రయత్నం 1999లో ప్రారంభమైందని, 2003లో జాబితాను ప్రచురించారని తెలుస్తుంది. దీనివల్ల ఓటర్లు ఇబ్బందులు పడిన సమాచారం కానీ, అంతకు ముందు ఓటర్ల జాబితాతో లింకు చేసుకోవాలని, లేక తమ తల్లిదండ్రుల పేర్లతో లింకు చేసుకోవాలని, లేని వాళ్ళు సాక్ష్యాధారాలు ఇవ్వాలనే షరతులు కూడా మనకు అప్పటి వార్తల్లో కనిపించవు.

జరుగుతున్న ప్రత్యేక ‘సమగ్ర’ ఓటర్ల జాబితాలోని షరతులు, రెండు దశాబ్దాల ముందటి జాబితాతో తప్పనిసరిగా లింకు చేసుకోవాలనే నియమం, ఓటర్ల గుర్తింపు పత్రాల సమర్పణ మొదలైనవి మనకి ‘ప్రజా ప్రాతినిధ్య చట్టం 1950’లో కానీ, ‘ఓటర్ల నమోదు నియమాలు 1960’లో గానీ దొరకవు. ఇవన్నీ ‘అవస రానికి తగ్గట్లు ప్రమాణాలని పెట్టొచ్చు’ అని చట్టంలో ఉన్న నియమాన్ని ఎన్నికల సంఘం విస్తృతంగా, నిరంకుశంగా విస్తరించి తయారుచేసిన ఫలితం.

విదేశీ చొరబాటుదారులు ఓటర్ గుర్తింపు కార్డులు తెచ్చుకుని తమ ఓట్ల ద్వారా రాజకీయాలని శాసిస్తున్నారనే ప్రచారోద్యమం భారతీయ జనతా పార్టీ విపరీతంగా చేస్తూ వస్తోంది. 2018లో అస్సాంకున్న సంక్లిష్ట వలసల చరిత్ర నేపథ్యంలో, ఎప్పటి నుంచో ఒప్పుకున్న డిమాండ్‌ని అనుసరించి రాష్ట్ర పౌరుల జాబితా తయారు చేస్తే, ముస్లింల కన్నా హిందువులు ఎక్కువగా తొలగింపబడ్డారు. దాంతో అసలు ఇక్కడ కాదు, దేశమంతా చొరబడ్డారు అంటూ జాతీయ పౌరుల జాబితా తయారు చేస్తామని 2019లో ప్రకటించారు. పౌరసత్వ చట్టాల్లో మతపరమైన ప్రమాణాలని ప్రవేశపెడితే అంతర్జాతీయ నిరసనతో పాటు దేశవ్యాప్త ప్రతిఘటన రావటంతో కొంత కాలం వెనక్కి తగ్గారు. కానీ, ఈవీఎంలతో పాటు, ఓటర్ల జాబితాను ఎంత తారుమారు చేసినా 2024 ఎన్నికల్లో ఎదురుదెబ్బ తినటంతో, 2025లో ఈ ఆయుధాన్ని కొత్త రూపంలో ప్రచారంలోకి తెచ్చారు. ఓటర్ల జాబితా నుంచి విదేశీ ఓటర్లని ఏరివేస్తామంటూ పౌరసత్వంతో దీన్ని జత చేశారు. ఒకప్పుడు అస్సాంకి మాత్రమే పరిమితమైన ఈ పౌరసత్వ పరీక్షని ఇప్పుడు అందరికీ వర్తింపజేస్తున్నారు. భారత పౌరసత్వ చట్టం బ్రిటిష్ ఇండియా విభజన నేపథ్యంలో ఏర్పడటంతో మొదటి నుంచీ కొన్ని షరతులు ఉంటూ వచ్చాయి. అస్సాం ఒప్పందం తర్వాత, 1986లో తెచ్చిన పౌరసత్వ చట్ట సవరణలో... భారత పౌరులు కావాలంటే పుట్టుకతో పాటు, కనీసం తల్లి గానీ, తండ్రి గానీ పౌరులు అయ్యుండాలనే నిబంధన, ఆ తర్వాత 2003లో తల్లిదండ్రులు ఇద్దరూ కూడా పౌరులు అవటమే గాక, అక్రమ వలసదారులు అయ్యుండకూడదని, అటువంటి వారిని ‘విదేశీయులుగా’ పరిగణించి ‘నిర్బంధ శిబిరాలకు’ తరలించాలనే నిబంధన తెచ్చారు. ఈ సవరణలని కాంగ్రెస్‌తో సహా అన్ని పార్టీల వాళ్ళు సమర్థించారు.

పౌరులు కాని వాళ్ళు ఓటర్ల జాబితాలో ఉండకూడదు అనే నియమం తప్ప, ఈ పౌరసత్వ చట్టాలకు, పౌరసత్వ నిర్ధారణ ప్రక్రియకు, ఓటర్ల జాబితాతో, దాని సవరణతో ఏ చట్టపరమైన సంబంధం లేదు. అయితే, ప్రత్యేక సమగ్ర ఓటర్ జాబితా సవరణలో ఈ ‘వంశ పారంపర్యత’ నిరూపణకు కేంద్ర స్థానం ఇచ్చారు. ప్రతి ఓటర్‌ని, 2002 జాబితాతో ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ తమ సంబంధాన్ని నిరూపించుకోవాల్సిందిగా కొత్త నియమం తెచ్చారు. అంటే, తాము గానీ, తమ తల్లిదండ్రులు, అమ్మమ్మ, తాతలు 2002 ఓటర్ల జాబితాలో ఉన్నారని చూపెట్టాలి. దీన్నే మాపింగ్ అంటారు. మనం, మన చుట్టాలు 2002 జాబితాలో లేకపోతే మనకి ఎన్నికల సంఘం నుంచి ముసాయిదా జాబితా తయారీ తర్వాత నోటీసు వస్తుంది. అప్పుడు మన స్థానిక ఎన్నికల ఆఫీసర్ దగ్గరికెళ్లి మనం ఇక్కడే పుట్టామనీ, చదివామనీ, లేదా ప్రభుత్వం మనని గుర్తించిందని సరిపడే సాక్ష్యాలని ఎన్నికల సంఘం చెప్పిన 11 పత్రాలు, ఇతర సాక్ష్యాల ద్వారా చూపెట్టి మన అర్హతని నిరూపించుకోవాలి. అలా చెయ్యలేకపోతే, మనం పూర్తి ‘అనుమానా స్పదులు’గా మారతాం.

అందరికీ ఉండే రేషన్ కార్డు, వివిధ రకాల సంక్షేమ కార్డులని, ఎవరైనా డబ్బులిచ్చి సంపాదిస్తారన్న నెపం మీద ఈ 11 పత్రాలలో వాటిని చేర్చలేదు. ఈ పత్రాల్లో అస్సాం పౌరసత్వ జాబితా, ఫారెస్టు రైట్స్ పత్రం, 10వ క్లాస్ సర్టిఫికెట్ అతి తక్కువమందికి ఉంటే.. పర్మినెంట్ రెసిడెంట్ సర్టిఫికెట్, ఫ్యామిలీ రిజిస్టర్ ఎవరికీ ఉండవు. అసలు ఈ ఫ్యామిలీ రిజిస్టర్ ఏమిటో ఇప్పటికీ చాలామంది అధికారులకే తెలియదు. రాజస్థాన్‌లో ఉన్నాయని వినికిడి. స్కూలు డ్రాప్‌ఔట్స్‌కి మిగిలిన ఆరింటిలో కుల ధ్రువీకరణ పత్రం కూడా ఉండదు. వీటన్నింటితో పాటు బెంగాల్ ఎన్నికల తర్వాత లాజికల్ డిస్క్రిపెన్సి పేరుతో కొత్త ‘తొలగింపు ప్రమాణాలు’ తెచ్చారు. మన పేరు, వివరాలు, ఓటర్ జాబితాలోనూ, అధికారిక పత్రాల్లోనూ ఏ తప్పులు లేకుండా సరిగ్గా సరిపోవాలి. తల్లులకు, పిల్లలకు మధ్య వయసులో తేడా

# ధరణి అక్రమాలపై ఉక్కుపాదం

ధరణి పోర్టల్‌ను అడ్డుపెట్టుకుని పేదల భూములు, ప్రభుత్వ భూములను అక్రమంగా కాజేసిన వారిపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ధరణి నుంచి భూభారతి వరకు జరిగిన ప్రతి భూ లావాదేవీని ఫాస్ట్‌ట్రాక్ విధానంలో విచారిస్తున్నామని, అక్రమాలకు పాల్పడిన వారెవరైనా చట్టం ముందు నిలబెట్టడం ఖాయమని హెచ్చరించారు. ధరణి పోర్టల్‌ను అడ్డుగా చేసుకుని భారీ స్థాయిలో భూ అక్రమాలు, అక్రమ మ్యుటేషన్లు, ప్రభుత్వ భూముల బదిలీలు జరిగాయని అన్నారు. ప్రస్తుతం ప్రతి వ్యవహారాన్ని ఆధారాలతో సహా పరిశీలిస్తున్నామని, నిజాలను ప్రజల ముందుంచుతామని తెలిపారు. అంతేగాక ఎవరి హయాంలో ఎంత భూమి నిషేధిత జాబితాలో చేరిందో తేలుస్తామన్నారు. తాము అధికారంలోకి వచ్చినప్పుడు నిషేధిత జాబితాలో ఎంత భూమి ఉంది? ఆ భూములను ఎవరు, ఎప్పుడు, ఏ కారణాలతో చేర్చారు? తర్వాత ఎందుకు తొలగించారు? అనే ప్రతి అంశంపై సమగ్ర విచారణ జరుగుతోందన్నారు. ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను కూడా అదే స్థాయిలో పరిశీలిస్తున్నామని స్పష్టం చేశారు. కొత్తగా ఒక్క సెంటు భూమి కూడా నిషేధిత జాబితాలో చేర్చలేదు. ప్రస్తుత ప్రభుత్వం కొత్తగా అంగుళం భూమిని కూడా నిషేధిత జాబితాలో చేర్చలేదని మంత్రి స్పష్టం చేశారు. హైకోర్టు ఆదేశాల మేరకు ధరణి పోర్టల్‌లో ఉన్న జాబితానే కోర్టుకు సమర్పించామని, వివాదాలు లేని ప్రైవేట్ ఆస్తులు లేదా ప్లాట్లను ప్రభుత్వం నిషేధిత జాబితాలో చేర్చిందన్న ప్రచారం పూర్తిగా అసత్యమని పేర్కొన్నారు. రాష్ట్రంలో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపాలనే లక్ష్యంతో ప్రభుత్వం రీసర్వే చేపట్టిందని తెలిపారు. ఇప్పటికే 276 గ్రామాల్లో సర్వే పూర్తైందని, ప్రతి సర్వే నంబర్‌కు ఆధార్ తరహాలో ప్రత్యేక భూధార్ నంబర్ కేటాయిస్తామని చెప్పారు. ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని, కేవలం రెండు శాతం మాత్రమే అభ్యంతరాలు వచ్చాయని వివరించారు. రాష్ట్రంలో సుమారు 85 వేల ఎకరాల అసైన్డ్ భూములు ఉన్నాయని, వాటి విషయంలో సమగ్ర విధాన నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అన్ని కోణాల్లో ప్రభుత్వం చర్చిస్తోందని తెలిపారు. ప్రభుత్వ భూముల పరిరక్షణలో ఎలాంటి రాజీ ఉండదని, ఎవరికీ అనుకూలంగా లేదా వ్యతిరేకంగా వ్యవహరించే ప్రశ్నే లేదని మంత్రి స్పష్టం చేశారు. నిబంధనల ప్రకారమే ప్రతి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. క్యూర్ పరిధిలో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ టవర్స్‌ను చూసి బీఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేక విమర్శలు చేస్తున్నారని మంత్రి విమర్శించారు. కొల్లూరులో గత ప్రభుత్వం నిర్మించిన 2బీహెచ్‌కే ఇళ్లలో వర్షం వస్తే నీళ్లు కారుతున్నాయని మీడియా దృష్టికి వచ్చిన విషయాన్ని ప్రస్తావిస్తూ, అది గత ప్రభుత్వ నాణ్యతకు నిదర్శనమని ఎద్దేవా చేశారు. అయినప్పటికీ ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఆ ఇళ్లను కూడా మరమ్మతులు చేయిస్తామని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లకు కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోయినా, లబ్ధిదారులు ఇబ్బంది పడకుండా రాష్ట్ర ప్రభుత్వమే ÷నైల్ బిల్లులు చెల్లిస్తుందని మంత్రి ప్రకటించారు. భూముల మార్కెట్ విలువల సవరణ తర్వాత ప్రభుత్వం అంచనా వేసిన దానికంటే 10 నుంచి 20 శాతం వరకు అధిక ఆదాయం వచ్చిందని మంత్రి తెలిపారు. స్టాంప్స్ / రిజిస్ట్రేషన్స్ శాఖ ఆదాయం కూడా గణనీయంగా పెరిగిందన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు వార్షిక ఆదాయం సుమారు రూ.13 వేల కోట్లు ఉండగా, గత ఏడాది అది రూ.15 వేల కోట్లకు చేరిందని, ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.18 వేల కోట్లకు చేరుకునే అవకాశం ఉందని వెల్లడించారు. రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ల సంఖ్య కూడా గణనీయంగా పెరిగిందని మంత్రి పొంగులేటి తెలిపారు.

# ఒక్కరోజులో రెండు లక్షలు దాటిన మీసేవ లావాదేవీలు

**తొలిసారి రికార్డు స్థాయిలో మీసేవ కార్యకలాపాలు**

**దేశంలోనే నెంబర్ వన్ గా మీసేవ ఆన్‌లైన్ ప్లాట్ ఫార్మ్**

**మంత్రి దుద్ధిళ్ల శ్రీధర్ బాబు**



ఎ ప్రభుత్వ సేవలు, లావాదేవీలను ఆ÷-లనైన్ లో ఒకే వేదిక మీద అందిస్తోన్న మీసేవ మరొక రికార్డును నమోదు చేసింది. శుక్రవారం ఒక్క రోజే 2,20,172 లావాదేవీలు నమోదు అయ్యాయి. ఇలా ఒకే రోజు రికార్డు స్థాయిలో మీసేవ కార్యకలాపాలు జరిగాయని ఐటిశాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు వెల్లడించారు. మీసేవ డిజిటల్ ఎ÷-లాట్ ఫామ్ ను మరింతగా అభివృద్ధి చేయటం, సేవలను విస్తృత పరచటం, ఆమేరకు ప్రజల వాడకాన్ని ప్రోత్సహించటంలో ప్రజాప్రభుత్వం చొరవచూపిస్తోంది. దీంతో కొత్త రికార్డులు నమోదవుతున్నాయి. రాష్ట్ర పౌరులకు వేగంగా, పారదర్శకమైన, సమర్థవంతమైన సేవలను అందించేందుకు మీసేవ వేదికను ప్రభుత్వం నిరంతరం బలోపేతం చేస్తోందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఒక్క రోజులో రికార్డు స్థాయిలో ఎలాంటి అవాంతరాలు లేని లావాదేవీల ద్వారా దేశంలోనే నెంబర్ వన్ గవర్నమెంట్ ఆ÷-లనైన్ ఎ÷-లాట్ ఫార్మ్ గా మీ సేవ నిలిచిందని మంత్రి అన్నారు. ÷-రతీ రోజు సరాసరి 70 నుంచి 80 వేల కార్యకలాపాలు మీసేవ ద్వారా నమోదవుతాయి. శుక్రవారం ఒకే రోజులో 2.20 లక్షలకు పైగా లావాదేవీలు నమోదయ్యాయి. వీటిల్లో ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన ఫ్యామిలీ కార్డు, రవాణాశాఖ, ఆదాయ ధృవీకరణ పత్రాల అప్లికేషన్లు మొదటి మూడు స్థానాల్లో నిలిచాయి. ఘనత తెలంగాణ ప్రభుత్వ డిజిటల్ సేవల వ్యవస్థపై ప్రజల్లో నెలకొన్న విశ్వాసానికి నిదర్శనంగా నిలిచిందని మంత్రి ప్రకటించారు. పనితీరును మెరుగుపరచడం, సేవల లభ్యతను విస్తరించడం, కొత్త పౌర సేవలను అందుబాటులోకి తీసుకురావడం, సాంకేతిక, మౌలిక వసతులను బలోపేతం చేయడం లాంటి చర్యల ఫలితంగానే ఈ మైలురాయి సాధ్యమైందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మీసేవ కేంద్రాల ద్వారా ఎలాంటి అంతరాయం లేకుండా ప్రజలకు సేవలను అందించడంలో విశేష కృషి చేసిన నిర్వాహకులు, సాంకేతిక బృందాలను మంత్రి అభినందించారు. మీసేవ ద్వారా ప్రస్తుతం ఫ్యామిలీ కార్డు, ఆదాయ, కుల, నివాస ధ్రువపత్రాలు, వివిధ రిజిస్ట్రేషన్లు, ప్రభుత్వ యుటిలిటీ చెల్లింపులు, అలాగే పలు ప్రభుత్వ శాఖలకు సంబంధించిన సేవలు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మీసేవ కేంద్రాల్లో డిజిటల్ వేదికల ద్వారా ప్రజలకు సులభంగా అందుబాటులో ఉన్నాయి. అవసరాలకు అనుగుణంగా మరిన్ని సేవలను మీసేవలో చేర్చడం, ఆధునిక సాంకేతికతను వినియోగించడం, సేవల నాణ్యత, వేగం, పారదర్శకతను మరింత మెరుగుపరచడం ద్వారా ప్రజలకు అత్యుత్తమ సేవలను అందించేందుకు కట్టుబడి ఉన్నామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు.

## జాతీయత పరిశీలించిన తర్వాతే విదేశీయుల డిపోర్టేషన్

మొదటిపేజీ తరువాయి

నిర్బంధించడాన్ని సవాలు చేస్తూ దాఖలైన ఒక పిటిషన్‌పై విచారణలో భాగంగా హోంమంత్రిత్వ శాఖ న్యాయస్థానాని (ాబజూతీవఎవ జశీబతీ)కి ఈ విషయాన్ని వెల్లడించింది.

ఒక విదేశీయుడికి శిక్ష లేదా కోర్టు విచారణలు పూర్తయిన తర్వాత.. ఆ వ్యక్తి వద్ద చెల్లుబాటు అయ్యే ప్రయాణ పత్రం లేదా పాస్‌పోర్ట్ ఉండి, వారిపై మరే ఇతర క్రిమినల్ కేసు పెండింగ్‌లో లేనట్లయితే వారిని బహిష్కరించవచ్చని కేంద్రం వెల్లడించింది. వారిని దేశం నుంచి డిపోర్ట్ చేసే ముందు సంబంధిత దేశ రాయబార కార్యాలయం నుంచి జాతీయత ధృవీకరణ పత్రాన్ని తప్పనిసరిగా పొందాల్సి ఉంటుందని స్పష్టం చేసింది.

ఇక్కడ ఉమ్మివేసి.. విదేశాల్లో పరిశుభ్రంగా ఉంటారా..?

మరో వైపు గతేడాది నుంచి ఇప్పటివరకు అమెరికా మొత్తం 4,840 మంది భారతీయులను వెనక్కి పంపించిందని ఇటీవల విదేశాంగశాఖ వెల్లడించింది. రష్యా సైన్యంలో ఇంకా సుమారు 24 మంది భారతీయులు పనిచేస్తున్నట్లు గుర్తించామని, వారిని తీసుకువచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపింది. ప్రభుత్వ ప్రయత్నాల ఫలితంగా ఇప్పటివరకు 139 మందిని వెనక్కు తీసుకువచ్చామని, మరో 24 మంది ఇంకా అక్కడే ఉన్నారని పేర్కొంది.

## ‘నాకు 15 ఏళ్లే.. క్షమించండి మోదీజీ’

మొదటిపేజీ తరువాయి

“నిరసనల్లో భాగంగా కొందరి ప్రభావానికి లోనైన నేను ప్రధానికి వ్యతిరేకంగా చెడు మాటలు మాట్లాడాను. నా వయసు 15 ఏళ్లు. నేను చేసిన పని క్షమించదగినది కాదు. ఇంతకు ముందెప్పుడూ ఇలా చేయలేదు. ఇక ముందూ చేయను. నా మాటలకు సిగ్గుపడుతున్నాను. యావత్ దేశానికి క్షమాపణలు చెప్తున్నాను. నన్ను క్షమించండి” అని బాలిక ఆ వీడియోలో మాట్లాడింది.

**నిరసనకారులు మన పిల్లలే!**

ఆమెపై నోయిడా పోలీస్ స్టేషన్‌లో బుధవారం కేసు నమోదైంది. జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసి.. దిల్లీలోని పార్లమెంట్ స్ట్రీట్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేశారు. ఆమె వ్యాఖ్యలు ప్రధాని పదవిని అగౌరవపర్చేలా, శాంతియుత పరిస్థితులకు భంగం కలిగించేలా ఉన్నాయంటూ అందిన ఫిర్యాదు ఆధారంగా ఈ కేసు నమోదైంది. అయితే ఆ ఫిర్యాదులో ఆమె వయసు 25 ఏళ్లు అని ప్రస్తావించగా.. వీడియోలో మాట్లాడిన బాలిక తన వయసును 15 ఏళ్లుగా వెల్లడించింది. జంతర్‌మంతర్‌లో నిరసన సందర్భంగా తనను తిట్టిన విద్యార్థులను క్షమిస్తున్నట్లు ప్రధాని మోదీ ఇన్‌స్టాలో కొన్ని గంటలముందు వీడియో పోస్టు చేసిన సంగతి తెలిసిందే. “యవ్వన దశలో ఇలాంటి తప్పిదాలు జరుగుతుంటాయి. పసితనం అంటే అదే. నేను వాళ్లను క్షమిస్తున్నా” అంటూ మోదీ తన పోస్టులో పేర్కొన్నారు.

తన కుమార్తె మాట్లాడిన భాషపై ఆ అమ్మాయి తల్లి కూడా స్పందించారు. “పోలీసు అధికారులకు ఇప్పటికే క్షమాపణ లేఖ ఇచ్చాం. జరిగినదానికి మేం ఎంతగానో చింతిస్తున్నాం” అని మీడియాతో అన్నారు.ద

## రెచ్చగొట్టే వ్యాఖ్యలు, క్రైం బిల్లుపై సెలక్ట్ కమిటీ చర్చ

మొదటిపేజీ తరువాయి

వచ్చే సమావేశంలో సభ్యులందరీ నుంచి సూచనలను తీసుకుంటామని చెప్పుకొచ్చారు. అసెంబ్లీలో విద్వేషపూరిత ప్రసంగాల నిరోధానికి చట్టం తీసుకువస్తామని స్పష్టం చేశారు. శాసనసభలో విద్వేషపూరిత ప్రసంగాలు చేయకుండా తమ కమిటీ నివేదిక సిద్ధం చేస్తుందని తెలిపారు. ఆయా రాజకీయ పార్టీలతో పాటు సమాజంలో పేరొందిన వారి సలహాలు తీసుకుంటామని అన్నారు. వ్యక్తుల గౌరవం కాపాడే విధంగా తమ కమిటీ నివేదిక ఉంటుందని వివరించారు. భావప్రకటన స్వేచ్ఛకు భంగం కలిగించబోమని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## అత్యవసర చికిత్స కోసం హైదరాబాద్ మెట్రోలో అవయవాల తరలింపు

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: అత్యవసర వైద్య చికిత్స కోసం అవయవాలు తరలించేందుకు హైదరాబాద్ మెట్రో అధికారులు గ్రీన్ ఛానెల్ ఏర్పాటు చేశారు. గచ్చిబౌలి కేర్ ఆస్పత్రి నుంచి సికింద్రాబాద్ కిమ్స్‌కు గుండె, ఊపిరితిత్తుల్ని తరలించేందుకు సహకరించారు. వైద్యులు 14 కి.మీ దూరంలోని కిమ్స్‌కు కేవలం 25 నిమిషాల్లో వాటిని విజయవంతంగా చేర్చారు. అత్యవసర ఆరోగ్య కార్యక్రమాల కోసం మెట్రో మద్దతిస్తుందని ఈ సందర్భంగా అధికారులు వెల్లడించారు. ప్రాణాలు కాపాడే వైద్య చర్యలకూ తమ వంతు సహకారం ఉంటుందన్నారు.

## సోషల్ మీడియాతో పాత్ర మరువలేనిది

మొదటిపేజీ తరువాయి




తెలంగాణలోనే ఎన్నో సందర్భాల్లో వార్తను వార్తలా రాయలేని పరిస్థితి లేదా..? ఒక అమ్మాయి మీద లైంగిక దాడి జరిగింది.. కేంద్ర మంత్రి కుమారుడు ఈ దుర్మార్గమైన పని చేశాడని ఆ అమ్మాయి తల్లీదండ్రులు వచ్చి ఫిర్యాదు చేస్తే వారం రోజులు ఏ మీడియా రిపోర్ట్ చేసింది..? సోషల్ మీడియానే లేకపోతే ఆ అమ్మాయికి న్యాయం జరిగే పరిస్థితి ఉందా..? అని కేటీఆర్ ప్రశ్నించారు. నవతెలంగాణ దినపత్రిక 11వ వార్షికోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లో బాగ్ లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్న సెమినార్‌లో 'రాజ్యాంగం ? ప్రజాస్వామ్యం ? పత్రికా స్వేచ్ఛ' అంశంపై కేటీఆర్ ప్రసంగించారు. లగచర్లలో గిరిజనుల మీద అకృత్యాలు జరిగితే ఏ మీడియా రాసింది.. నేను ఈ మాట అంటున్నందుకు దయచేసి ఎవరూ ఏం అనుకోవద్దు.. వాస్తవాలు చెబితే చేదుగానే ఉంటాయి. ఈ రోజున్న పరిస్థితుల్లో డైరెక్టుగా శాసనసభలో, బయట ప్రభుత్వంలో ఉన్న పెద్దలు జర్నలిస్టుల పట్ల అసహనం వ్యక్తం చేస్తే కూడా ఏ మీడియా ప్రశ్నించింది.. ? హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో 400 ఎకరాల భూమి విషయంలో విద్యార్థులు కదం తొక్కే దాకా ఏ మీడియా రాసింది..?ఎక్కడుంది పరిశోధనాత్మక జర్నలిజం.. ఉందా..? నేను ఈ మాట అంటే మీలో చాలా మందికి మళ్లీ నాలో అహంకారం కనబడొచ్చు. నేను ఉన్నది ఉన్నట్టుగా అడుగుతున్నా.. ఉన్నదా రాసే పరిస్థితి.. చెప్పే పరిస్థితి ఉన్నదా..? అందరి ముందటే అడుగుతున్నా స్వేచ్ఛగా, నిర్భీతిగా పరిశోధనాత్మక కథనాలు వస్తున్నాయా..? వాస్తవాలు చెబితే నచ్చవన్నారు.

## సెప్టెంబర్ 15 నుంచి 23 వరకు శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు

మొదటిపేజీ తరువాయి

తిరుమల: తిరుమలలో ఈ ఏడాది రెండు బ్రహ్మోత్సవాలు భక్తులను ఆధ్యాత్మిక ఆనందంలో పరవశింప చేయనున్నాయి. సెప్టెంబర్ 15 నుంచి 23 వరకు నవాహ్నిక సాలకట్ల బ్రహ్మోత్సవాలు, అక్టోబర్ 12 నుంచి 20 వరకు నవరాత్రి బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించనున్నారు. సెప్టెంబర్ 14వ తేదీ సాయంత్రం అంకురార్పణతో వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. బ్రహ్మోత్సవాల్లో ప్రతి రోజు ఉదయం 8 నుంచి 10 గంటల వరకు, సాయంత్రం 7 గంటల నుంచి 9 గంటల వరకు వాహన సేవలు ఉంటాయి.

**వాహన సేవల వివరాలు..**

సెప్టెంబర్ 15న సాయంత్రం ధ్వజారోహణం, రాత్రి 9 గంటలకు పెద్ద శేష వాహనం.

16న ఉదయం 8 గంటలకు చిన్న శేష వాహనం, మధ్యాహ్నం 1 నుంచి 3 గంటల వరకు స్నపనం, రాత్రి 7 గంటలకు హంస వాహనం.

17న ఉదయం 8 గంటలకు సింహ వాహనం, రాత్రి 7 గంటలకు ముత్యపు పందిరి వాహనం,

18న ఉదయం 8 గంటలకు కల్పవృక్ష వాహనం, రాత్రి 7 గంటలకు సర్వ భూపాల వాహనం,

19న ఉదయం 8 గంటలకు మోహినీ అవతారం, సాయంత్రం 6:30 నుంచి రాత్రి 11:30 గంటల వరకు గరుడ వాహనం

20న ఉదయం 8 గంటలకు హనుమంత వాహనం, సాయంత్రం 4 గంటలకు స్వర్ణ రథం, రాత్రి 7 గంటలకు గజ వాహనం.

21న ఉదయం 8 గంటలకు సూర్యప్రభ వాహనం, మధ్యాహ్నం 1 నుంచి 3 గంటల వరకు స్నపనం, రాత్రి 7 గంటలకు చంద్రప్రభ వాహనం,22న ఉదయం 7 గంటలకు రథోత్సవం, రాత్రి 7 గంటలకు అశ్వ వాహనం,23న ఉదయం 6 నుంచి 9 వరకు చక్రస్నానం, రాత్రి ధ్వజావరోహణం.

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక



# గాయత్రి విద్యానికేతన్‌లో ఘనంగా వనమహోత్సవం --
# విద్యార్థులకు, తల్లిదండ్రులకు మొక్కల పంపిణీ

**పెద్దపల్లి ఆగస్టు 1 జన తెలంగాణ**

పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్లో ఈరోజు వనమహోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు మరియు వారి తల్లిదండ్రులకు సుమారు 1050 మొక్కలు గులాబీ మందార గన్నేరు మరియు జామ సపోటా అంజీర్ మల్బరీ ఉసిరి సీతాఫలం మరియు వివిధ రకాల పూలు, పండ్ల, ఔషధ మొక్కలను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం వనమహోత్సవాన్ని నిర్వహిస్తూ విద్యార్థుల్లో చిన్నప్పటి నుంచే ప్రకృతి పట్ల ప్రేమ, బాధ్యత, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. విద్యార్థులు తమ ఇళ్ల వద్ద ఈ మొక్కలను నాటి సంరక్షించడం ద్వారా



పచ్చదనాన్ని పెంపొందించడంతో పాటు, వాటి ద్వారా లభించే పూలు, పండ్లను ఆనందంగా వినియోగిస్తున్నారని తల్లిదండ్రుల నుంచి మంచి స్పందన లభిస్తోందని చెప్పారు. ఆ ప్రోత్సాహమే ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమాన్ని మరింత ఉత్సాహంగా నిర్వహించేందుకు స్ఫూర్తినిస్తోందని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా గాయత్రి విద్యానికేతన్ కరస్పాండెంట్ రజని దేవి మాట్లాడుతూ, పిల్లలను చిన్నప్పటి నుంచే ప్రకృతితో మమేకం చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. వర్షాకాలం మొక్కలు నాటడానికి అత్యంత అనుకూలమైన సమయం కావడంతో ఈ సందర్భంగా మొక్కలను పంపిణీ చేసినట్లు వివరించారు. ప్రతి విద్యార్థి ఒక మొక్కను నాటి, దాని సంరక్షణ బాధ్యతను స్వీకరించాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో గాయత్రి విద్యానికేతన్ ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులు తాము అందుకున్న మొక్కలను ప్రేమతో నాటి, వాటిని బాధ్యతగా సంరక్షిస్తామని ప్రతిజ్ఞ చేశారు.

"పచ్చని చెట్లు... ప్రగతికి మెట్లు" అనే నినాదంతో నిర్వహించిన ఈ కార్యక్రమం అందరి ప్రశంసలను అందుకుంది.

# బిజెపి రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డ మీడియా ఇన్‌చార్జి ఎన్.వి. సుభాష్ విడుదల చేసిన పత్రికా ప్రకటన

**●సైబర్ క్రైమ్ డీసీపీ అరవింద్ బాబుపై వేటు - కాంగ్రెస్ ప్రభుత్వ కక్షసాధింపు చర్యే**

**హైదరాబాద్ ఆగస్టు 1 జన తెలంగాణ**

దేశ ప్రధాని నరేంద్ర మోదీ గారిని తీవ్రంగా అవమానిస్తూ, మార్ఫింగ్ వీడియోలతో సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన వారిపై చట్టప్రకారం కేసు నమోదు చేసిన సైబర్ క్రైమ్ డీసీపీ అరవింద్ బాబును విధులనుంచి తప్పించి డీజీపీ కార్యాలయానికి అటాచ్ చేయడం ఆక్షేపణీయం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఒక రాష్ట్రానికి ముఖ్యమంత్రిలా కాకుండా, చాలా "చీప్" గా వ్యవహరిస్తున్నారనడానికి ఈ ఘటన మరో ఉదాహరణ.

రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న దేశ ప్రధానిపై అవమానకరమైన, విద్వేషపూరిత పోస్టులు పెట్టిన వారిపై చర్యలు తీసుకోకుండా, చట్టబద్ధంగా తన విధులను నిర్వర్తించిన ఒక పోలీసు అధికారిని బాధ్యతల నుంచి తప్పించడం తీవ్రమైన విషయం. ప్రభుత్వం తన అధికారులకు అండగా ఉండాల్సింది పోయి బాధ్యత నిర్వర్తించిన అధికారిపై వేటు వేయడం సిగ్గుచేటు. ఈ నిర్ణయం వెనుక కారణాలను రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఇద్దరు మహిళా జర్నలిస్టులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించిన ప్రభుత్వం, దేశ ప్రధానిని ట్రోల్ చేస్తే మెడల్స్ ఇస్తుందా? రేవంత్ రెడ్డికి వస్తే ఒక న్యాయం, ప్రధానికి మరో న్యాయమా? ఇదేనా రాజ్యాంగానికి మీరిచ్చే గౌరవం? తెలంగాణలో అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అమలులో ఉందా? లేదా రాహుల్ - రేవంత్ రెడ్డి (===) చట్టాలు నడుస్తున్నాయా?

తెలంగాణలో దేశ ప్రధానిని అవమానించిన వారిపైనే చర్యలు లేకుంటే.. సామాన్యుల పట్ల బెదిరింపులకు పాల్పడిన వారి సంగతెలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు.కాంగ్రెస్, ఎంఐఎం గుండాలు, విదేశీ శక్తులు బిజెపి కార్యకర్తలపై దాడులు చేసినప్పుడు ఫిర్యాదు చేస్తే కూడా స్పందించరా? ఇది మాపై దాడి చేసేందుకు వారికి లైసెన్స్ ఇచ్చినట్లేనా?"15 నిమిషాలు పోలీసులను పక్కకు తప్పిస్తే హిందువుల అంతు చూస్తాం" అన్న అక్బరుద్దీన్ కు వంతపాడుతున్న తరహాలోనే, నేడు రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారు.రాష్ట్రంలో నేరస్థులకు, అసాంఘిక శక్తులకు దాడులు చేసే స్వేచ్ఛ ఉంది కానీ, సామాన్య ప్రజలకు ఫిర్యాదు చేసే స్వేచ్ఛ, అధికారులకు ఆ ఫిర్యాదును స్వీకరించే స్వేచ్ఛ లేదా?రాష్ట్రంలో ఎఫ్ఐఆర్ నమోదు కావాలంటే సీఎంఓ (జమీా) నుంచి అనుమతి తీసుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. మాట వినని, నిజాయితీగా పనిచేసే అధికారులపై బదిలీల పేరుతో వేధింపులకు గురిచేస్తున్నారు.

20 ఏళ్ల రాజకీయ అనుభవం అని చెప్పుకునే రేవంత్ రెడ్డికి పరిపాలనపై కనీస అవగాహన లేదు. విద్యార్థులు ఫీజు రీఎంబర్స్‌మెంట్ అడిగితే క్రిమినల్స్ అని, ఓయూ విద్యార్థులను తాగుబోతులని కించపరిచిన రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా తన స్థాయిని మరిచి మాట్లాడుతున్నారు. చట్టాన్ని, పోలీసు వ్యవస్థను తన గుప్పిట్లో పెట్టుకుని అసాంఘిక శక్తులకు వంతపాడుతున్న రేవంత్ రెడ్డి హోంమంత్రిగా ఉండటానికి పూర్తిగా అనర్హుడు. హుందాతనం లేని పాలన అందిస్తున్న రేవంత్ రెడ్డి తక్షణమే తన ముఖ్యమంత్రి, హోంమంత్రి పదవులకు రాజీనామా చేయాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తోంది.

# లక్ష కోట్ల రూపాయలతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు కల్వకుంట్ల కుటుంబం ధనదాహాన్ని మాత్రమే తీర్చింది

**●మేడిపల్లి సత్యం, ఎమ్మెల్యే చొప్పదండి**

**హైదరాబాద్ ఆగస్టు 1 జన తెలంగాణ**

కాంగ్రెస్ నిర్మించిన ఎల్లంపల్లి ప్రాజెక్టు లక్షల క్యూసెక్కుల నీటిని అందించిందనీ

లక్ష కోట్ల రూపాయలతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు కల్వకుంట్ల కుటుంబం ధనదాహాన్ని మాత్రమే తీర్చింది. ఒక్క కుంటకూ నీరు అందించలేదన్నారు

కాంగ్రెస్ నిర్మించిన ఎల్లంపల్లి, శ్రీరాంసాగర్ ప్రాజెక్టుల నుంచే ప్రస్తుతం నీరు వస్తోంది

గత రెండున్నరేళ్లుగా కాళేశ్వరం సంబంధం లేకుండానే రాష్ట్రం అత్యధిక వరి దిగుబడిలో దేశంలోనే రికార్డు సృష్టించిందనీ తెలిపారు

కేసీఆర్ కుటుంబం చేసిన అవినీతిని ఒప్పుకుని ఇప్పటికైనా ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలి.

మా వల్లే నీళ్లు వస్తున్నాయని ఇంకా సిగ్గులేకుండా మాట్లాడుతున్నారన్నారు

ఇప్పుడు వస్తున్నది ఎల్లంపల్లి నీళ్లే. ఎల్లంపల్లి ప్రాజెక్టును కాంగ్రెస్ నిర్మించింది.

కాళేశ్వరం వల్ల గత మూడేళ్లుగా ఎందుకు ఉపయోగం లేకపోయింది? బ్యారేజీలు కుంగిపోయాయనీ మండిపడ్డారు

కేసీఆర్ నిర్మించిన బ్యారేజీలు కుంగిపోయాయి. నీటిని నిల్వ చేయడానికి అవి పనికిరావని ఎన్‌డీఎస్ఏ (చీఋూా) తేల్చిచెప్పింది.

రాష్ట్రంలో కరువు వస్తే బాగుంటుందని కోరుకున్న ఏకైక పార్టీ బీఆర్ఎస్.

రాష్ట్రంలో కరువు రావాలి, ప్రజలు అర్ధాకలితో ఉండాలి, పంటలు పండకూడదనే నీచమైన ఆలోచనలు చేస్తున్నారు.




హరీశ్ రావు ఒక అడుగు ముందుకేసి సీఎం రేవంత్ రెడ్డిపై క్షుద్రపూజలు చేయిస్తున్నాడన్నారు

హరీశ్ రావుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని చూసి ఓర్వలేకపోతున్నాడు. కళ్లు మండిపోతున్నాయి.

రైతులు పచ్చగా ఉంటే చూడలేకపోతున్నాడు.

హరీశ్ రావు తిరుచ్చి, శివమొగ్గలో క్షుద్రపూజలు చేశాడు. దీనిపై సమాధానం చెప్పాలనీ డిమాండ్ చేశారు

స్పందించకపోతే మౌనమే అంగీకారంగా భావించాల్సి వస్తుందనీ

హరీశ్ రావు దీనిపై మాట్లాడాలి. ఆధారాలు మా దగ్గర ఉన్నాయి.

ఎందుకు క్షుద్రపూజలు చేశాడో చెప్పాలన్నారు

సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండటాన్ని ఓర్వలేకపోతున్నారు.

ఎన్ని కుట్రలు, క్షుద్రపూజలు చేసినా భగవంతుడి ఆశీస్సులు మా సీఎం రేవంత్ రెడ్డికి ఉన్నాయన్నారు

కరువు వస్తే బాగుంటుందని బీఆర్ఎస్ నాయకులు అన్నారు.

బీఆర్ఎస్ నాయకుల చిల్లర రాజకీయాలు, డ్రామాలు తెలంగాణలో నడవకూడదని దేవుడు రాష్ట్రంలో వర్షాలు కురిపిస్తున్నాడు.

ఎల్‌నీనో వల్ల కరువు వస్తుందని అన్నారు. కానీ వరుణదేవుడు కరుణించి తెలంగాణలో వర్షాలు కురిపిస్తున్నాడన్నారు

భవిష్యత్తులో కూడా మంచి వర్షాలు కురుస్తాయి.

సీఎం రేవంత్ రెడ్డి ముందుచూపుతో ఎల్లంపల్లి నుంచి మిడ్ మానేరు, లోయర్ మానేరు ప్రాజెక్టులకు నీటిని పంప్ చేయిస్తున్నారు.

కాంగ్రెస్ అంటేనే రైతుల సంక్షేమం గురించి ఆలోచించే పార్టీ. అని పేర్కొన్నారు

ప్రాజెక్టులు కడితే ఎంత కమిషన్ వస్తుందనే ఆలోచించే పార్టీ బీఆర్ఎస్.

కాంగ్రెస్ హయాంలో ఎన్నో ప్రాజెక్టులు నిర్మించినా ఇలాంటి ఇబ్బందులు రాలేదు.

కాంగ్రెస్ ప్రభుత్వాల కమిట్‌మెంట్ అలాంటిది. మంచి మనసుతో పనిచేస్తే ఆ నిర్మాణాలు శాశ్వతంగా నిలబడతాయన్నారు

బీఆర్ఎస్ నిర్మించిన కాళేశ్వరం ఇప్పుడు "కూలేశ్వరం"గా మారింది.

వర్షాలు పడాలి, రైతులు బాగుండాలని కొండగట్టులో మేమంతా గిరి ప్రదక్షిణ చేశాం. అని తెలిపారు

అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్లుగా బీఆర్ఎస్ నాయకులు మారారు.

ఎల్లంపల్లి నీళ్లను కాళేశ్వరం నీళ్లుగా తప్పుడు ప్రచారం చేస్తున్నారు.

బీఆర్ఎస్ నాయకులు చేసిన తప్పులకు ముక్కు నేలకు రాసి తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలనీ డిమాండ్ చేశారు

# ఆషాఢ మాస బోనాల పండుగ సందర్భంగా 138 ఆలయ కమిటీలకు ప్రభుత్వ ఆర్థిక సహాయ నిధుల చెక్కుల పంపిణీ

**కూకట్పల్లి ఆగస్టు 1 జన తెలంగాణ**

తెలంగాణ రాష్ట్ర ఆషాఢ మాస బోనాల పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం, దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో అందజేస్తున్న ఆర్థిక సహాయ నిధుల చెక్కుల పంపిణీ కార్యక్రమం కూకట్పల్లి నియోజకవర్గంలోని భరత్ నగర్ శ్రీ హరిహర క్షేత్రం ఆలయ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించబడింది.

ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ బండి రమేష్ , కూకట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పుష్పా రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై, కూకట్పల్లి నియోజకవర్గ పరిధిలోని 138 ఆలయ కమిటీల అధ్యక్షులకు ప్రభుత్వ ఆర్థిక సహాయ నిధుల చెక్కులను అందజేశారు.

ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని పేర్కొన్నారు. జగజ్జనని అమ్మవారి ఆశీస్సులు రాష్ట్ర



ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతూ దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా ముందుకు సాగుతోందని అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి ఫలాలు గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు ప్రతి ఒక్కరికీ చేరేలా నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. ఆలయాల అభివృద్ధికి, ఆధ్యాత్మిక సంప్రదాయాల పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గంలోని ఆలయ కమిటీల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇంటింటికి ఉచితంగా 5 మొక్కల పంపిణి





**హైదరాబాద్ ఆగస్టు 1 జన తెలంగాణ**

హైదరాబాద్ మెట్రోపోలీటన్ డెవలప్మెంట్ అథారిటీ, అర్బన్ ఫారెస్ట్రీ ఆధ్వర్యంలో జు+ – సిటీ టెర్రస్ గార్డెనర్స్ సహకారంతో నెక్లెస్ రోడ్ లో జరుగుతున్న నర్సరీ మేళా లో ఇంటింటికి ఉచితంగా 5 మొక్కల పంపిణి జరిగింది. ఈ కార్యక్రమానికి నగరవాసుల నుండి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి అర్బన్ ఫారెస్ట్రీ డైరెక్టర్ రోహిత్ గోపిడి, ×ఖీా గారు పాల్గొని మొక్కలు పంపిణీ చేసారు. శ్రీ రోహిత్ మాట్లాడుతూ హైదరాబాద్ వంటి మహానగరం లో వేగవంతమైన జీవనశైలి, పెరుగుతున్న కాలుష్యం, తగ్గుతున్న పచ్చదనం, రసాయన అవశేషాలు ఉన్న ఆహారం పై ఆందోళనలు, జీవనశైలి వ్యాధుల పెరుగుదల వంటి పరిస్థితుల దృష్ట్యా ప్రతి ఇంటిలో మొక్కలు పెంచడం, పచ్చదనాన్ని కాపాడడం మరియి పర్యావరణాన్ని కాపడాల్సిన ఆవశ్యకత హైదరాబాద్ మహానగరం లో ఎంతైనా ఉందన్నారు. ఇందులో ప్రజల భాగస్వామ్యన్ని పెంచడం లక్ష్యం గా ప్రతి ఇంటికి 5 మొక్కలు ( మూడు పండ్ల మొక్కలు, రెండు ఔషాద లేదా అలంకరణ మొక్కలు ) ఆధారకార్డ్ ఆధారంగా ఈ సంవత్సరం లక్ష కుటుంబాలకి పంపిణి చేయాలనీ మహాలక్ష్యంతో ఎవీణూా అర్బన్ ఫారెస్ట్రీ పనిచేస్తోందని తెలియచేసారు. ఈ రోజు 800 కుటుంబాలకు 4000 మామిడి, ఉసిరి, నిమ్మ, గోరింట, నిమ్మ గడ్డి, అకాలి?ఫా బ్రౌన్, టెకోమా గాడిచౌది, జమ్మి మొక్కలు పంపిణి చేశారు.

ఈ నగరం లోని నివాసలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రతి పౌరుడు ఒక ఉద్యమంలా తీసుకొని ఈ నగరాన్ని, హరిత నగరం లా మరియు ఆరోగ్యవంతమైన మహానగరం లా తీర్చి దిద్దాలని రోహిత్ కోరారు. ఈ కార్యక్రమం గురించి ఎలక్ట్రానిక్, ప్రింట్, సోషల్ మీడియా లో అధికారులు ప్రచారం చేయడం వలన నగర ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం మహానగరం లో పచ్చదనం పెంపొందడమే కాకుండా కాలుష్యం తగ్గుతుందని మొక్కలు తీసుకొన్న లబ్ధిదారులు అభిప్రాయం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ చక్రపాణి, ఎవీణూా ప్రజా సంబదాల అధికారి(ౡాా ) ాతీఱ శ్రీకాంత్, సిటీ టెర్రస్ గార్డెన్స్ కో ఫౌండర్ సరోజ, హార్టికల్చర్ ఆఫీసర్ జ్ఞాన సుందర్, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ సౌమ్య,ప్లాంటేషన్ అసిస్టెంట్ రాము పాల్గొన్నారు.

# 55 గోవా మద్యం బాటిళ్ల పట్టివేత..

**హైదరాబాద్ ఆగస్టు 1 జన తెలంగాణ**



శంషాబాద్ ఎయిర్ పోర్ట్ కు గోవా నుంచి మద్యం బాటిళ్లను తీసుక వస్తున్నారనే సమాచారం మేరకు ఎక్సైజ్ ఎస్టీఎఫ్ సీ, డీ టీంల సీఐ వెంకటేశ్వర్లు, నాగరాజు సిబ్బంది కలిసి పహాడ్ షరీఫ్ వద్ద వాహనాల తనిఖీలు నిర్వహించారు.

ఈ తనిఖీల్లో 55 గోవాకు చెందిన మద్యం బాటిళ్లను స్వాధీనం చేసు కున్నట్లు సీఐలు తెలిపారు.

మద్యం బ ఆటిళ్ల శంషాబాద్ ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించారు.

# 5.8 కేజీల గంజాయి పట్టివేత..

**హైదరాబాద్ ఆగస్టు 1 జన తెలంగాణ**

ఎస్టీఎఫ్ ఏ టీమ్ సీఐ ఎంపిఆర్ చంద్రశేఖర్ టీమ్, మేడ్చల్ డీటీఎఫ్ సీఐ నర్సిరెడ్డి టీమ్ కలిసి జరిగిన దాడుల్లో 5.8 కేజీల గంజాయిని పట్టుకున్నారు.

కొంపల్లి ఏరియా గంజాయి అమ్మకాలు జ ర ు వ త ు న్నా ర నే సమాచారం మేరకు ఎస్టిఎఫ్, డీటీఎఫ్ టీమ్‌లు కలిసి 11-1-1165/4 ఇంట్లో నిర్వహించిన తనిఖీల్లో రూ. 3 లక్షల విలువ చేసే 5.8 కేజీల గంజాయి పట్టుబడింది.



ఈ కేసులో ఇద్దరిపై కేసు నమోదు చేశారు.

హట్‌గడ్ సునీల్ (27) అనే వ్యక్తిని అరెస్టు చేశారు.

హట్‌గడ్ అమన్ పరారీలో ఉన్నట్లు గుర్తించారు.

గంజాయిని, నిందితుడిని కొంపల్లి ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించినట్లు ఎస్టీఎఫ్ ఏ టీమ్ లీడర్ విష్ణుమూర్తి తెలిపారు.

జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక



# ఆపరేషన్ ముస్కాన్-12లో 6,307 మంది చిన్నారుల రక్షణ

**- 5,041 మంది బాల కార్మికుల రక్షణ.. 1,705 కేసులు.. 1,710 మంది అరెస్టు**

**- ఇతర రాష్ట్రాలు, నేపాల్‌కు చెందిన 2,860 మంది చిన్నారుల గుర్తింపు**

హైదరాబాద్, ఆగస్టు 01 : జన తెలంగాణ



బాల కార్మిక వ్యవస్థ, బాలల అక్రమ రవాణా నిర్మూలనకు తెలంగాణ పోలీసులు చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్-12లో రాష్ట్రవ్యాప్తంగా 6,307 మంది చిన్నారులను రక్షించారు. జూలై 1 నుంచి 31 వరకు నెల రోజుల పాటు నిర్వహించిన ప్రత్యేక ఆపరేషన్‌లో మహిళా భద్రత విభాగం ఆధ్వర్యంలో పోలీసులు, మహిళా శిశు సంక్షేమ శాఖ, కార్మిక, వైద్య శాఖలు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీలు, జిల్లా బాలల సంరక్షణ విభాగాలు, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేశాయని మహిళా భద్రత విభాగం డైరెక్టర్ చారు సిన్హా తెలిపారు.

రాష్ట్రవ్యాప్తంగా 124 సబ్‌డివిజన్ పోలీసు బృందాల్లో 620 మంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ముందస్తుగా ఎస్‌ఓపీలు, చట్టాలపై శిక్షణ ఇచ్చి, రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు, దేవాలయాలు, ఇటుక బట్టీలు, మెకానిక్ షాపులు, నిర్మాణ ప్రదేశాలు, టీ దుకాణాలు వంటి బాల కార్మికులు ఎక్కువగా కనిపించే ప్రాంతాలను గుర్తించి తనిఖీలు నిర్వహించారు.

ఆపరేషన్‌లో రక్షించిన 6,307 మంది చిన్నారుల్లో 5,892 మంది బాలురు, 415 మంది బాలికలు ఉన్నారు. వీరిలో 3,447 మంది తెలంగాణకు చెందినవారు కాగా, 2,860 మంది ఇతర రాష్ట్రాలు, నేపాల్‌కు చెందినవారు. మొత్తం 5,041 మంది బాల కార్మికులు, ఒక బానిస కార్మికుడు, 647 మంది వీధి బాలలు, 43 మంది భిక్షాటన చేస్తున్న చిన్నారులు, 11 మంది ఇంటి నుంచి పారిపోయిన చిన్నారులు, డ్రాప్‌అవుట్లు, బాల్య వివాహాలు, అక్రమ దత్తత వంటి ఇతర విభాగాల్లో 563 మంది చిన్నారులను గుర్తించి రక్షించారు.

ఈ ఆపరేషన్ సందర్భంగా 1,705 కేసులు నమోదు చేసి, 1,710 మందిని అరెస్టు చేశారు. ఈ కేసుల్లో 1,989 మంది చిన్నారులను రక్షించారు. కార్మిక శాఖ 1,381 తనిఖీ నివేదికలు జారీ చేయగా, కనీస వేతనాల చట్టం కింద రూ.37.95 లక్షల జరిమానాలు విధించింది.

రక్షించిన చిన్నారుల్లో 5,737 మందిని కుటుంబాలకు అప్పగించగా, 570 మందిని బాలల సంరక్షణ కేంద్రాలకు తరలించారు.

హోటళ్లు, ధాబాలు, వీధి వ్యాపారాలు, నిర్మాణ రంగం, కిరాణా దుకాణాలు, ఆటోమొబైల్ రంగం, మాంసం దుకాణాలు, ఇటుక బట్టీలు, వెల్డింగ్ వర్క్‌షాపులు, బేకరీలు, పాదరక్షల దుకాణాలు, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ షాపులతో పాటు పాఠశాల మానేసిన చిన్నారులను కూడా గుర్తించి రక్షించినట్లు చారుసిన్హా తెలిపారు.

బాల కార్మిక వ్యవస్థ, బాలల అక్రమ రవాణా, బానిస కార్మిక వ్యవస్థ నిర్మూలనలో అన్ని శాఖల సమన్వయంతో తెలంగాణ మరోసారి దేశానికి ఆదర్శంగా నిలిచిందని మహిళా భద్రత విభాగం డైరెక్టర్ చారు సిన్హా పేర్కొన్నారు.

# నిబంధనలకు మించి ఇంకుడు గుంతల నిర్మాణం.. వర్షపు నీటి సంరక్షణలో ఆదర్శంగా భవన యజమానులు

హైదరాబాద్‌ఆగస్టు 1 జన తెలంగాణ

ఓసీ సర్టిఫికేట్ కోసమే కాకుండా భవిష్యత్తు నీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని నాలుగు రీచార్జ్ పిట్ల ఏర్పాటు

హైదరాబాద్‌లోని ప్రకాశ్‌నగర్ వార్డు, మోతీలాల్ నెహ్రూ నగర్, ఇంటి నంబర్ 1-11-252/50/Aలో శ్రీ వినోద్ శ్రీ భాష్యం భవన యజమానులు సమర్థవంతమైన రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ వ్యవస్థను ఏర్పాటు చేసి వర్షపు నీటి సంరక్షణలో అందరికీ ఆదర్శంగా నిలిచారు.

భవన యజమానులు కేవలం ఆక్యుపెన్సీ సర్టిఫికేట్ (ఓసీ) పొందేందుకు అవసరమైన నిబంధనలను పాటించడానికే పరిమితం కాకుండా, భవిష్యత్తులో పెరిగే నీటి అవసరాలు, భూగర్భ జలాల పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని బాధ్యతాయుతంగా వ్యవహరించారు.

నిబంధనల ప్రకారం అవసరమైన వాటికంటే అదనంగా ఇంకుడు గుంతలను నిర్మించి, వర్షపు నీటిని సమర్థవంతంగా భూగర్భంలోకి ఇంకించే శాశ్వత వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నారు.

ఈ ప్రాంగణంలో 6 అడుగుల పొడవు, 4 అడుగుల వెడల్పు, 6 అడుగుల లోతుతో మొత్తం నాలుగు రీచార్జ్ పిట్లు నిర్మించారు. భవనం పైకప్పుపై పడే వర్షపు నీటిని ప్రత్యేక పైప్‌లైన్ల ద్వారా ఈ ఇంకుడు గుంతల్లోకి మళ్లిస్తున్నారు. ప్రస్తుతం రైన్‌వాటర్ హార్వెస్టింగ్ వ్యవస్థ పూర్తిస్థాయిలో, సమర్థవంతంగా పనిచేస్తోంది.

ఈ భవన ప్రాంగణంలో బోర్‌వెల్ ఉంది. క్రమబద్ధంగా వర్షపు నీటిని భూగర్భంలోకి మళ్లించడం వల్ల వేసవి కాలంలో కూడా బోర్‌వెల్ పనిచేస్తుండటం రైన్‌వాటర్ హార్వెస్టింగ్ వల్ల కలిగే ప్రయోజనాలకు నిదర్శనంగా నిలుస్తోంది.

నిబంధనలను కేవలం అధికారిక ప్రక్రియగా చూడకుండా, రేపటి నీటి భద్రత కోసం స్వచ్ఛందంగా అదనపు ఇంకుడు గుంతలను నిర్మించిన భవన యజమానుల చర్య అభినందనీయమని జలమండలి పేర్కొంది. ఇలాంటి




బాధ్యతాయుతమైన చర్యలను ఇతర గృహ, అపార్ట్‌మెంట్, వాణిజ్య భవన యజమానులు కూడా అనుసరించాలని సూచించింది.

ప్రతి ఇంటి పైకప్పుపై పడే వర్షపు నీటిని వృథాగా కాలువల్లోకి వెళ్లనీయకుండా ఇంకుడు గుంతలు, రీచార్జ్ పిట్లు లేదా పనిచేయని బోర్‌వెల్‌లలోకి మళ్లించాలని జలమండలి ప్రజలకు విజ్ఞప్తి చేసింది.

దీనివల్ల భూగర్భ జలమట్టం పెరగడంతో పాటు బోర్‌వెల్‌ల మనుగడ మెరుగుపడి, విలువైన నీటి వనరులు సంరక్షించబడతాయి. ముఖ్యంగా వేసవి కాలంలో ప్రభుత్వ తాగునీటి సరఫరా, ట్యాంకర్లపై పడే ఒత్తిడిని తగ్గించవచ్చని తెలిపింది.

జలమండలి ఎండీ అశోక్ రెడ్డి:

ఓసీ సర్టిఫికేట్ కోసం నిబంధనలు పాటించడం మాత్రమే కాకుండా, భవిష్యత్తు తరాల నీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని అదనపు ఇంకుడు గుంతలను నిర్మించుకోవాలి. నేటి వర్షపు నీటి సంరక్షణే రేపటి నీటి భద్రతకు పునాది అని పిలుపునిచ్చారు.

ప్రత్యేకంగా అభినందించిన జలమండలి ఎండీ అశోక్ రెడ్డి

---

నగరంలోని పలు ప్రాంతాల్లో స్వచ్ఛందంగా రెయిన్‌వాటర్ హార్వెస్టింగ్ వ్యవస్థలు, ఇంకుడు గుంతలు, ఇంజెక్షన్ వెల్‌లు ఏర్పాటు చేసుకుని భూగర్భ జలాల పెంపునకు కృషి చేస్తున్న అపార్ట్‌మెంట్ వాసులు, గృహ యజమానులు, కాలనీ ప్రతినిధులను జలమండలి ఎండీ అశోక్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

గాంధీనగర్‌లోని ఉదయ బ్లాసమ్ అపార్ట్‌మెంట్ నివాసితులు తాగునీటి సమస్యపై జలమండలిని సంప్రదించి, సాంకేతిక బృందం సూచనల మేరకు 2026 మే చివరి వారంలో రెండు రెయిన్‌వాటర్ హార్వెస్టింగ్ వ్యవస్థలను ఇంజెక్షన్ వెల్‌లతో ఏర్పాటు చేశారు. స్వల్ప వర్షాలకే కొద్ది రోజుల్లో బోర్‌వెల్ నీటి దిగుబడి గణనీయంగా పెరగడం అభినందనీయమని ఎండీ పేర్కొన్నారు.

అలాగే వెంకటగిరి--యూసుఫ్‌గూడకు చెందిన కావల్ కుమార్, రాక్‌టౌన్ కాలనీలోని ఏస్ రత్న పెర్ల్ అపార్ట్‌మెంట్‌కు చెందిన రవీందర్ రెడ్డి, మణికొండలోని అనుహార్ పర్పుల్ ట్యూన్స్ అపార్ట్‌మెంట్‌కు చెందిన కరుణాకర్ రెడ్డి, బాచుపల్లిలోని సీఎస్‌ఆర్ క్లాసిక్ అపార్ట్‌మెంట్‌కు చెందిన పవన్ కుమార్, కొండాపూర్‌లోని బొమ్మరిల్లు రెసిడెన్సీకి చెందిన రంగారావు, నాగోల్ కో-ఆపరేటివ్ బ్యాంక్ కాలనీకి చెందిన లవకుశ రెడ్డి చేపట్టిన చర్యలను ప్రశంసించారు.

సనత్‌నగర్ చెక్ కాలనీలోని ఆకృతి రెసిడెన్సీకి చెందిన శ్రీనివాస్, మోతీనగర్ సమీపంలోని గాయత్రీనగర్‌కు చెందిన నాగేశ్వరరావు, హయత్‌నగర్‌కు చెందిన పూర్ణచందర్ రావు, శ్రీనగర్ కాలనీలోని పార్కులో రెయిన్‌వాటర్ హార్వెస్టింగ్ వ్యవస్థ ఏర్పాటుకు సహకరించిన చిన్నారావును కూడా అభినందించారు.

# ధరణి అక్రమాలపై ఉక్కుపాదం

- అక్రమాల బట్టబయలుకు ఫాస్ట్‌ట్రాక్ విచారణ
- పేదల భూములు కాజేసిన వారిని వదిలిపెట్టం
- నిషేధిత జాబితాలో కొత్తగా అంగుళం భూమి కూడా చేర్చలేదు
- భూముల ధరల సవరణతో స్టాంప్స్ ఌ రిజిస్ట్రేషన్ల ఆదాయం 20% వరకు పెరుగుదల
- త్వరలో అసైన్డ్ భూములపై సమగ్ర విధాన నిర్ణయం
- కేంద్రం నిధులు
- ఇవ్వకపోయినా ఇందిరమ్మ ఇళ్ల ఫైనల్ బిల్లులు చెల్లిస్తాం
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్ ఆగస్టు 1 జన తెలంగాణ

- ధరణి పోర్టల్‌ను అడ్డుపెట్టుకుని పేదల భూములు, ప్రభుత్వ భూములను అక్రమంగా కాజేసిన వారిపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతుందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార ఌ పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ధరణి నుంచి భూభారతి వరకు జరిగిన ప్రతి భూ లావాదేవీని ఫాస్ట్‌ట్రాక్ విధానంలో విచారిస్తున్నామని, అక్రమాలకు పాల్పడిన వారెవరైనా చట్టం ముందు నిలబెట్టడం ఖాయమని హెచ్చరించారు.

శనివారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ధరణి పోర్టల్‌ను అడ్డుగా చేసుకుని భారీ స్థాయిలో భూ అక్రమాలు, అక్రమ మ్యుటేషన్లు, ప్రభుత్వ భూముల బదిలీలు జరిగాయని



అన్నారు. ప్రస్తుతం ప్రతి వ్యవహారాన్ని ఆధారాలతో సహా పరిశీలిస్తున్నామని, నిజాలను ప్రజల ముందుంచుతామని తెలిపారు. అంతేగాక ఎవరి హయాంలో ఎంత భూమి నిషేధిత జాబితాలో చేరిందో తేలుస్తామన్నారు.

తాము అధికారంలోకి వచ్చినప్పుడు నిషేధిత జాబితాలో ఎంత భూమి ఉంది? ఆ భూములను ఎవరు, ఎప్పుడు, ఏ కారణాలతో చేర్చారు? తర్వాత ఎందుకు తొలగించారు? అనే ప్రతి అంశంపై సమగ్ర విచారణ జరుగుతోందన్నారు. ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను కూడా అదే స్థాయిలో పరిశీలిస్తున్నామని స్పష్టం చేశారు. కొత్తగా ఒక్క సెంటు భూమి కూడా నిషేధిత జాబితాలో చేర్చలేదు.

ప్రస్తుత ప్రభుత్వం కొత్తగా అంగుళం భూమిని కూడా నిషేధిత జాబితాలో చేర్చలేదని మంత్రి స్పష్టం చేశారు. హైకోర్టు ఆదేశాల మేరకు ధరణి పోర్టల్‌లో ఉన్న జాబితానే కోర్టుకు సమర్పించామని, వివాదాలు లేని ప్రైవేట్ ఆస్తులు లేదా ప్లాట్లను ప్రభుత్వం నిషేధిత జాబితాలో చేర్చిందన్న ప్రచారం పూర్తిగా అసత్యమని పేర్కొన్నారు.

రాష్ట్రంలో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపాలనే లక్ష్యంతో ప్రభుత్వం రీసర్వే చేపట్టిందని తెలిపారు. ఇప్పటికే 276 గ్రామాల్లో సర్వే పూర్తైందని, ప్రతి సర్వే నంబర్‌కు ఆధార్ తరహాలో ప్రత్యేక భూధార్ నంబర్ కేటాయిస్తామని చెప్పారు. ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని, కేవలం రెండు శాతం మాత్రమే అభ్యంతరాలు వచ్చాయని వివరించారు.

రాష్ట్రంలో సుమారు 85 వేల ఎకరాల అసైన్డ్ భూములు ఉన్నాయని, వాటి విషయంలో సమగ్ర విధాన నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అన్ని కోణాల్లో ప్రభుత్వం చర్చిస్తోందని తెలిపారు.

ప్రభుత్వ భూముల పరిరక్షణలో ఎలాంటి రాజీ ఉండదని, ఎవరికీ అనుకూలంగా లేదా వ్యతిరేకంగా వ్యవహరించే ప్రశ్నే లేదని మంత్రి స్పష్టం చేశారు. నిబంధనల ప్రకారమే ప్రతి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

క్యూర్ పరిధిలో ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ టవర్లును చూసి బీఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేక విమర్శలు చేస్తున్నారని మంత్రి విమర్శించారు. కొల్లూరులో గత ప్రభుత్వం నిర్మించిన 2బీహెచ్‌కే ఇళ్లలో వర్షం వస్తే నీళ్లు కారుతున్నాయని మీడియా దృష్టికి వచ్చిన విషయాన్ని ప్రస్తావిస్తూ, అది గత ప్రభుత్వ నాణ్యతకు నిదర్శనమని ఎద్దేవా చేశారు. అయినప్పటికీ ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఆ ఇళ్లను కూడా మరమ్మతులు చేయిస్తామని చెప్పారు.

గ్రామీణ ప్రాంతాల్లో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లకు కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోయినా, లబ్ధిదారులు ఇబ్బంది పడకుండా రాష్ట్ర ప్రభుత్వమే ఫైనల్ బిల్లులు చెల్లిస్తుందని మంత్రి ప్రకటించారు.

భూముల మార్కెట్ విలువల సవరణ తర్వాత ప్రభుత్వం అంచనా వేసిన దానికంటే 10 నుంచి 20 శాతం వరకు అధిక ఆదాయం వచ్చిందని మంత్రి తెలిపారు. స్టాంప్స్ ఌ రిజిస్ట్రేషన్స్ శాఖ ఆదాయం కూడా గణనీయంగా పెరిగిందన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు వార్షిక ఆదాయం సుమారు రూ.13 వేల కోట్లు ఉండగా, గత ఏడాది అది రూ.15 వేల కోట్లకు చేరిందని, ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.18 వేల కోట్లకు చేరుకునే అవకాశం ఉందని వెల్లడించారు. రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ల సంఖ్య కూడా గణనీయంగా పెరిగిందని మంత్రి పొంగులేటి తెలిపారు.

## ఆప్యాయ వాతావరణంలో పౌర్ణిమ జన్మదిన వేడుకలు -- శుభాకాంక్షలు తెలిపిన బండి రమేష్




కూకట్‌పల్లి ఆగస్టు 1 జన తెలంగాణ

కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్‌చార్జి, టీపీసీసీ ఉపాధ్యక్షులు మరియు తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ తమ కార్యాలయ సిబ్బందిలోని పౌర్ణిమ జన్మదిన సందర్భంగా ఆమెకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, పౌర్ణిమ ఆయురారోగ్యాలు, ఆనందం, ఐశ్వర్యం, విజయాలతో నిండిన సుఖసంతోషాల జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారు. ఆమె కోరుకున్న ప్రతి లక్ష్యం నెరవేరి, జీవితంలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని భగవంతుడిని ప్రార్థించారు.

అనంతరం పౌర్ణిమ, బండి రమేష్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి వారి ఆశీర్వాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా శ్రీ బండి రమేష్ గారు ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి, మిఠాయిలు అందజేసి అభినందించారు.

ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, రామారావు, రమణ, కామినేని వాసు, అస్లాం, శ్రీనివాస్, మహేష్, నాగార్జున, అరుణ్, బాలరాజు, సృజన్, పర్వేట్, సంధ్య, రమాదేవి, జ్యోతి తదితరులు పాల్గొని పౌర్ణిమకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## పాలమూరు జిల్లాలో విద్యార్థులపై లాఠీచార్జ్‌ను ఖండించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు

హైదరాబాద్ ఆగస్టు 1 జన తెలంగాణ

పాలమూరు జిల్లాలో విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జ్ చేయడాన్ని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు తీవ్రంగా ఖండించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులపై లాఠీచార్జ్ చేయడం ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ప్రజాస్వామ్య దేశంలో ప్రతి పౌరుడికి, ముఖ్యంగా యువతకు మరియు విద్యార్థులకు తమ అభిప్రాయాలను వ్యక్తపరిచే హక్కు రాజ్యాంగం కల్పించిందని ఆయన పేర్కొన్నారు. అలాంటి శాంతియుత నిరసనలను అణచివేయడానికి పోలీసు బలగాలను వినియోగించడం అత్యంత దురదృష్టకరమని అన్నారు.

విద్యార్థులపై నమోదు చేసిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని, లాఠీచార్జ్ ఘటనపై ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని రాంచందర్ రావు డిమాండ్ చేశారు. విద్యార్థుల గొంతును అణచివేసే ప్రయత్నాలను బిజెపి తీవ్రంగా వ్యతిరేకిస్తుందని, విద్యార్థులకు అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు.

## ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలం

హైదరాబాద్ ఆగస్టు 1 జన తెలంగాణ




తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో నేడు ధర్నా చౌక్, ఇందిరా పార్క్, హైదరాబాద్ వద్ద నిర్వహించిన మహా ధర్నా కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు డా. కె. లక్ష్మణ్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రాష్ట్రంలోని ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావిస్తూ, రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు.

ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు, ఖాళీ పోస్టుల భర్తీ, పెండింగ్ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని అన్నారు. ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని, విద్యా వ్యవస్థను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడం ప్రభుత్వ బాధ్యత అని, ఉపాధ్యాయుల పట్ల నిర్లక్ష్య వైఖరిని వెంటనే వీడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

## తెలంగాణ రైజింగ్-2047’లో భాగస్వామ్యం అవ్వండి

- ప్రభుత్వం, పరిశ్రమలు, సమాజం సమష్ఠి కృషితోనే రాష్ట్ర సమగ్రాభివృద్ధి
- సీఎస్ఆర్ ద్వారా కీలక పాత్ర పోషించాలని కార్పొరేట్ సంస్థలకు పిలుపు
- ‘సదరన్ ఇండియా రీజినల్ కాన్ఫరెన్స్ ఆఫ్ కంపెనీ సెక్రటరీస్’లో మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్ ఆగస్టు 1 జన తెలంగాణ

కార్పొరేట్ సామాజిక బాధ్యత(సీఎస్ఆర్) ద్వారా ‘తెలంగాణ రైజింగ్-2047’ లక్ష్యసాధనలో భాగస్వామ్యం కావాలని కార్పొరేట్ సంస్థలకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పిలుపునిచ్చారు. ప్రభుత్వం, పరిశ్రమలు, సమాజం సమష్ఠిగా కృషి చేస్తేనే రాష్ట్ర సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ది ఇన్స్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రటరీస్ ఆఫ్ ఇండియా(ఐసీఎస్ఐ), హైదరాబాద్ ఛాప్టర్ ఆధ్వర్యంలో కొండాపూర్ లోని తెలంగాణ కాంట్రాక్టర్స్ కల్చరల్ క్లబ్ లో రెండ్రోజుల పాటు నిర్వహించనున్న ‘50వ సదరన్ ఇండియా రీజినల్ కాన్ఫరెన్స్ ఆఫ్ కంపెనీ సెక్రటరీస్’ను శనివారం ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... ‘తెలంగాణ రైజింగ్-2047’ అనేది కేవలం ప్రభుత్వ కార్యక్రమం కాదని, సమాజంలోని అన్ని వర్గాల భాగస్వామ్యంతో సాకారమయ్యే అభివృద్ధి విజన్ అని వివరించారు. ఆర్థిక వృద్ధితో పాటు సామాజిక పురోగతి సమాంతరంగా సాగేలా... ఆవిష్కరణల ద్వారా ఉపాధి అవకాశాలు సృష్టించేలా... అభివృద్ధి ప్రతి నియోజకవర్గానికి, దాని ఫలాలు సమాజంలోని ప్రతి వర్గానికి చేరేలా ఈ బృహత్తర ప్రణాళికను రూపొందించామన్నారు.

## 'చైనా పీస్' ఇక 'సీక్రెట్ సోల్జర్'.. నిహాల్ కోదాటి, సూర్య శ్రీనివాస్, అక్కి విశ్వనాధ రెడ్డి స్పై డ్రామా 'చైనా పీస్' టైటిల్ మార్పు.. 'సీక్రెట్ సోల్జర్'గా ప్రేక్షకుల ముందుకు -- సెన్సార్ పూర్తి చేసుకున్న సినిమా - యూ/ఏ సర్టిఫికెట్‌తో సెప్టెంబర్‌లో గ్రాండ్ రిలీజ్

**జన తెలంగాణ సినిమా**

నిహాల్ కోదాటి, సూర్య శ్రీనివాస్ హీరోలుగా అక్కి విశ్వనాధ రెడ్డి దర్శకత్వంలో రూపొందుతున్న యూనిక్ స్పై డ్రామా 'చైనా పీస్'. మూన్ లైట్ డ్రీమ్స్ బ్యానర్‌పై తెరకెక్కిన ఈ చిత్రంలో కమల్ కామరాజు, రఘు బాబు, రంగస్థలం మహేష్, శ్రీనివాస్ వడ్లమాని, శ్రీకాంత్ అయ్యంగార్ కీలక పాత్రలు పోషించారు.

ఇప్పటికే ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ మంచి బజ్‌ను క్రియేట్ చేసింది. యూనిక్ కాన్సెప్ట్, ఆకట్టుకునే ప్రెజెంటేషన్, యాక్షన్, థ్రిల్, హ్యూమర్ ఎలిమెంట్స్‌తో విడుదలైన టీజర్ సినిమాపై అంచనాలను మరింత పెంచింది.

ఇంతకుముందు 'చైనా పీస్' పేరుతో ప్రేక్షకులకు పరిచయమైన ఈ చిత్రం, ఇప్పుడు 'సీక్రెట్ సోల్జర్' పేరుతో ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా ఈ చిత్రానికి సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సీబీఎఫ్‌సీ) యూ/ఏ 16ం సర్టిఫికెట్ జారీ చేసింది.

అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రాన్ని 2026 సెప్టెంబర్‌లో థియేటర్లలో విడుదల చేయడానికి నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు.

ఈ చిత్రానికి సురేష్ రగుతు సినిమాటోగ్రాఫర్‌గా వ్యవహరించగా, మార్తాండ్ కె. వెంకటేష్ ఎడిటర్‌గా పనిచేశారు.

నటీనటులు: నిహాల్ కోదాటి, సూర్య శ్రీనివాస్, హర్షిత బండ్కమూరి, కమల్ కామరాజు, తులసి, రఘు బాబు, రంగస్థలం మహేష్, శ్రీనివాస్ వడ్లమాని, శ్రీకాంత్ అయ్యంగార్.

టెక్నికల్ టీం:
రచన, దర్శకత్వం: అక్కి విశ్వనాధ రెడ్డి
బ్యానర్: మూన్ లైట్ డ్రీమ్స్
డైరెక్టర్ ఆఫ్ ఫోటోగ్రఫీ: సురేష్ రగుతు
సంగీతం: కార్తీక్ రోడ్రిగ్జ్
ఎడిటర్: మార్తాండ్ కె. వెంకటేష్
పీఆర్వో: తేజస్వీ సజ్జా

## అబద్ధమేవ జయతే' చిత్రంలోని 'అమ్మ కోసం' పాటను విడుదల చేసిన దర్శక-నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ



**జన తెలంగాణ సినిమా**

విభిన్న కథాంశంతో తెరకెక్కుతున్న 'అబద్ధమేవ జయతే' చిత్రంలోని హృదయాలను హత్తుకునే 'అమ్మ కోసం' పాటను ప్రముఖ దర్శక-నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ ఘనంగా విడుదల చేశారు. ఈ సందర్భంగా చిత్రబృందానికి ఆయన శుభాకాంక్షలు తెలియజేస్తూ, సినిమా ఘన విజయం సాధించాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా తమ్మారెడ్డి భరద్వాజ మాట్లాడుతూ, "'అమ్మ కోసం' పాటలో మంచి భావోద్వేగం ఉంది. ప్రతి ఒక్కరి హృదయాన్ని తాకేలా ఈ గీతం రూపొందింది. ఇలాంటి మంచి కాన్సెప్ట్‌తో వస్తున్న 'అబద్ధమేవ జయతే' చిత్రం ప్రేక్షకుల ఆదరణ పొందాలని కోరుకుంటున్నాను" అని అన్నారు.

2026లో ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ వినోదాత్మక చిత్రానికి కార్తీక్ కొండ కథ, కథనం, దర్శకత్వం వహించారు. కొండ సందీప్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.

గర్భవతిగా ఉన్న తన భార్యకు ఆడపిల్ల పుడితే అది అబద్ధాలు చెప్పిన వారికి శిక్ష అనే నమ్మకంతో, ఎట్టి పరిస్థితుల్లోనూ అబద్ధం చెప్పకుండా నిజాయితీగా జీవించాలని ప్రయత్నించే ఓ భర్త చుట్టూ సాగే వినోదభరితమైన కథతో ఈ చిత్రం రూపొందుతోంది. నవ్వులతో పాటు ఆలోచింపజేసే సందేశాన్ని కూడా ఈ సినిమా ప్రేక్షకులకు అందించనుంది.

ఈ చిత్రంలో బాబు మోహన్, ప్రవణ్య రెడ్డి, సుశాంత్ యాష్కీ, భాను ప్రకాష్, వికాస్, విజయ, ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు.

'అమ్మ కోసం' పాటకు ఇప్పటికే చిత్రబృందం నుంచి విశేష స్పందన లభిస్తుండగా, విడుదలైన అనంతరం ప్రేక్షకుల నుంచి కూడా మంచి ఆదరణ లభిస్తుందని యూనిట్ ఆశాభావం వ్యక్తం చేసింది. త్వరలోనే ఈ చిత్రానికి సంబంధించిన టీజర్, ట్రైలర్‌తో పాటు మరిన్ని విశేషాలను విడుదల చేయనున్నట్లు నిర్మాతలు తెలిపారు.



## సైమా అవార్డ్స్ 2026.. ఉత్తమ నటుడు నామినేషన్స్.. పవన్‌తో పోటీపడేది వీళ్లే!

ఈసారి సైమా అవార్డ్స్-2026 వేడుక రసవత్తరంగా ఉండబోతోంది. దక్షిణాది భాషల్లో అత్యధిక నామినేషన్స్ దక్కించుకున్న చిత్రాల జాబితాను 'సైమా' అవార్డుల కమిటీ ఇటీవల ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు వివిధ కేటగిరీల్లో పోటీ పడుతున్న వారి వివరాలను వెల్లడించింది. సైమా అవార్డ్స్ - 2026లో తెలుగు నుంచి 'మిరాయ్' అత్యధికంగా 11 నామినేషన్స్ దక్కించుకుంది. 'సంక్రాంతికి వస్తున్నాం' మూవీకి 10 నామి నేషన్స్ దక్కాయి. 'తండేల్', 'కోర్ట్' మూవీలు చెరో 9 నామినేషన్స్‌ను సొంతం చేసుకున్నాయి. సెప్టెంబరు 11, 12 తేదీల్లో జరిగే వేడుకల్లో ఈ అవార్డులను ప్రదానం చేయనున్నారు.ఈసారి తెలుగులో ఉత్తమ నటుడు కేటగిరీ నామినేషన్స్ ఆసక్తికరంగా ఉన్నాయి. అగ్ర కథానాయకుడు పవన్‌కల్యాణ్ సారి నామినేషన్స్‌లో ఉండటం గమనార్హం. మొత్తం ఆరుగురు ఉత్తమ నటుడు విభాగంలో పోటీ పడుతున్నారు. పవన్‌కల్యాణ్ (ఓజీ), ధనుష్ (కుబేర), నాని (హిట్ 3) నాగచైతన్య (తండేల్), తేజ సజ్జా (మిరాయ్) వెంకటేశ్ (సంక్రాంతి వస్తున్నాం) ఇలా ఈసారి జాబితా భలే క్రేజీగా ఉంది. అన్నీ సూపర్‌హిట్ సినిమాలు కావడంతో పాటు, దేనికదే ప్రత్యేకమైనది. దీంతో ఎవరిని ఉత్తమ నటుడు అవార్డు వరిస్తుందన్నది ఆసక్తికరంగా మారింది.

## అమ్మ మాట చిరకాలం



సుడిగాలి సుధీర్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న చిత్రం... 'సుధీర్స్ జోకర్'. అయేషా కథానాయిక. పీఎస్ సునీల్ పుప్పాల దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీనివాసులు.పి.వి., విజయ్ దొంకాడ, శ్రీధర్ మక్కువ నిర్మాతలు. ఇందులో గాయత్రిదేవి అనే ఓ కీలకమైన పాత్రని సీనియర్ కథానాయిక అభిరామి పోషిస్తున్నట్టుగా ఓ ప్రకటనలో తెలుపుతూ, ఆమె లుక్‌ని శనివారం విడుదల చేసింది చిత్రబృందం. అమ్మకు ఇచ్చిన మాట చిరకాలం మిగిలిపోతుంది... అనే శీర్షికతో విడుదలైన ఆ లుక్ హృదయాల్ని హత్తుకునేలా ఉంది. సినిమాకి గాయత్రిదేవి పాత్ర ఎంతో కీలకమని, అందులో అభిరామి నటన ఎప్పటికీ గుర్తుండిపోతుందని సినీవర్గాలు చెప్పాయి. మురళీశర్మ, అజయ్ ఘోష్, రమేశ్ ఇందిరా, విష్ణు ఓయ్, మురళీధర్‌గౌడ్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: లియోన్ జేమ్స్, ఛాయాగ్రహణం: అహ్మద్ షెరీఫ్.

## భారత్‌లో రెండు రోజుల్లో స్పైడర్ మ్యాన్ రికార్డు వసూళ్లు..



మార్వెల్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూసిన 'స్పైడర్ మ్యాన్: బ్రాండ్ న్యూ డే' థియేటర్లలోకి వచ్చేసింది. గురువారం ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ హాలీవుడ్ చిత్రం బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల సునామీ సృష్టిస్తోంది. టామ్ హాలండ్ హీరోగా నటించిన ఈ మూవీ భారత్‌లో తొలిరోజే రూ.60.60 కోట్ల నెట్ వసూళ్లను సాధించి రికార్డులను బ్రేక్ చేసింది. ట్రేడ్ వర్గాల అంచనా ప్రకారం.. ఈ చిత్రం విడుదలైన రెండోరోజు కూడా తన సత్తా చాటింది. దేశవ్యాప్తంగా 16,902 షోల ద్వారా రూ.49.35 కోట్లు రాబట్టింది. దీంతో రెండు రోజుల్లోనే భారత్‌లో ఈ మూవీ రూ.131.46 కోట్ల గ్రాస్ వసూళ్లను సాధించింది. ఇక నెట్ కలెక్షన్ల విషయానికొస్తే రూ.109.95 కోట్లుగా నమోదైంది. మరోవైపు, ప్రపంచవ్యాప్తంగా ఈ చిత్రం తొలిరోజు సుమారు 167 నుంచి 173 మిలియన్ డాలర్ల వసూళ్లు సాధించినట్లు సమాచారం.భారత్‌లో బాక్సాఫీస్ వద్ద ఈ మూవీ పాత రికార్డులను బద్దలు కొడుతోంది. తొలిరోజు వసూళ్లతో జేమ్స్ కామెరూన్ 'అవతార్: ది వే ఆఫ్ వాటర్' (రూ.40కోట్లు), రూసో బ్రదర్స్ 'అవెంజర్స్: ఎండ్‌గేమ్' (రూ.53కోట్లు) రికార్డులను బ్రేక్ చేసింది. ప్రస్తుతం థియేటర్లలో ఉన్న క్రిస్టోఫర్ నోలన్ 'ది ఒడిస్సీ', విజయ్ పొలిటికల్ థ్రిల్లర్ 'జననాయగన్' చిత్రాలకు ఇది గట్టి పోటీ ఇస్తోంది. ఓపెనింగ్ వీకెండ్ పూర్తయ్యేసరికి భారత్‌లో ఈ మూవీ రూ.200 కోట్ల మార్కును దాటుతుందని విశ్లేషకుల అంచనా. మార్వెల్ సినిమాటిక్ యూనివర్స్‌లో టామ్ హాలండ్ 'స్పైడర్ మ్యాన్' సిరీస్ నుంచి వస్తున్న నాలుగో చిత్రమిది. గతంలో వచ్చిన 'నో వే హోమ్' భారీ విజయం సాధించిన సంగతి తెలిసిందే. డెస్టిన్ డానియల్ క్రెటన్ దర్శకత్వం వహించిన ఈ తాజా సినిమాలో టామ్ హాలండ్‌తో పాటు జెండాయా, జాకబ్ బాటలాన్, సేడీ సింక్, జాన్ బెర్న్‌తాల్, ట్రామెల్ టిల్మాన్ తదితరులు కీలక పాత్రలు పోషించారు.

## నా క్లిప్పింగ్స్‌తో యువతను తప్పుదోవ పట్టించొద్దు: కంగనా రనౌత్



నటి, భాజపా ఎంపీ కంగనా రనౌత్ ట్రోలర్స్‌పై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. తన సినిమాల్లోని సన్నివేశాలను చూపిస్తూ విమర్శలు చేస్తోన్న వారికి గట్టి కౌంటర్ ఇచ్చారు. దయచేసి యువతను తప్పుదోవ పట్టించొద్దని హితవు పలికారు. ఇటీవల యువతను ఉద్దేశించి కంగనా వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. కొందరు హిందూ యువతులు బాధ్యత లేకుండా.. స్వేచ్ఛ పేరిట తిరుగుతున్నారని ఆమె విమర్శించారు. వారిని 'గట్టర్ జనరేషన్' అని వ్యాఖ్యానించారు. దీనిపై సోషల్ మీడియాలో తీవ్ర దుమారం రేగింది. దీంతో కొందరు నెటిజన్లు కంగనా వ్యాఖ్యలను తప్పుబడుతూ.. ఆమె సినిమాల్లోని కొన్ని పాత్రలను, పాత వీడియోలను వైరల్ చేశారు.ఈ ట్రోలింగ్‌పై కంగనా ఇన్‌స్టాలో స్పందించారు. సినిమాల్లో తాను పోషించిన పాత్రలకు, నిజ జీవితానికి ముడిపెట్టొద్దని కోరారు. "నేను రూ.కోట్లు పారితోషికం తీసుకుని సినిమాల్లో ఆయా పాత్రలు పోషిస్తాను. పెద్ద పెద్ద ఈవెంట్లలో పాల్గొన్నప్పుడు నా చుట్టూ భారీ భద్రత ఉంటుంది. అలాంటి వాటిని ఉదాహరణగా చూపిస్తూ.. పబ్‌లలో, రోడ్ల మీద, ఫంక్షన్లలో కూడా యువత అలాగే ప్రవర్తించొచ్చని అంటారా? ఈ రెండూ ఒకటేనా?. నటిగా నా వృత్తికి తగ్గట్లుగా విభిన్న పాత్రలు పోషిస్తాను. ఈ విషయంలో నేను సిగ్గుపడాల్సింది ఏమీ లేదు. దయచేసి యువతను తప్పుదోవ పట్టించకండి. ఇవాళ ఇతరుల పిల్లలను మీరు తప్పుదోవ పట్టిస్తే.. రేపు ఆ పరిస్థితి మీ పిల్లలకూ రావచ్చు" అని కంగనా హెచ్చరించారు.

## భైరవుడి పాట



ఎస్‌జే సూర్య, కార్తి కథానాయకుడు కార్తి.. దర్శకుడు పీఎస్ మిత్రన్ కలయికలో రూపొందించిన విజయవంతమైన సినిమా 'సర్దార్'. ఇప్పుడీ స్పై యాక్షన్ థ్రిల్లర్‌కి కొనసాగింపుగా వీళ్లిద్దరి కలయికలోనే 'సర్దార్ 2' సిద్ధమైంది. ఎస్.లక్ష్మణ్ కుమార్, ఇషాన్ సక్సేనా నిర్మించారు. మాళవిక మోహనన్, ఆషికా రంగనాథ్, ఎస్‌జే సూర్య ముఖ్య పాత్రలు పోషించారు. ఈ సినిమా సెప్టెంబరు 10న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే శుక్రవారం ఈ చిత్ర టీజర్‌ని విడుదల చేశారు. "శాంతం శాంతం.. శాంతమే ప్రశాంతం" అంటూ ఎస్‌జే సూర్య డైలాగ్‌తో మొదలైన టీజర్ ఆద్యంతం ఆసక్తిరేకెత్తిస్తూ సాగింది. "ఇద్దరూ గూఢచారులు. ఒకడు తండ్రి.. ఒకడు కొడుకు" అంటూ రా ఏజెంట్స్‌గా కార్తి పాత్రల్ని పరిచయం చేసిన తీరు.. వాళ్లు చేసిన యాక్షన్ హంగామా.. సూర్య స్టైలిష్ విలనిజం.. అన్నీ ఆకర్షణగా నిలిచింది. "ఇప్పుడు ప్రశ్న ఏంటంటే.. గెలవబోయేది మంచి విలనా.. చెడ్డ హీరోలా" అంటూ ఆఖర్లో ఎస్‌జే సూర్య చెప్పిన డైలాగ్ ఆసక్తిరేకెత్తించింది.

# ఘనంగా "చెన్నై లవ్ స్టోరీ" మూవీ రూ.50 కోట్ల బ్లాక్ బస్టర్ సెలబ్రేషన్స్ ఈవెంట్

**జన తెలంగాణ సినిమా**

హీరో కిరణ్ అబ్బవరం, శ్రీ గౌరి ప్రియ జంటగా నటించిన "చెన్నై లవ్ స్టోరీ" సినిమా అన్ని వర్గాల ప్రేక్షకుల ఆదరణతో బాక్సాఫీస్ వద్ద 50 కోట్ల రూపాయల భారీ వసూళ్లు సాధించింది. హార్ట్ టచింగ్ ఎమోషనల్ లవ్ స్టోరీగా ఈ సినిమాకు ప్రతి ఒక్కరి ప్రశంసలు దక్కుతున్నాయి. టాలీవుడ్ లో మరోసారి ప్రేమ కథా చిత్రాల స్టామినా తెలియజేసింది "చెన్నై లవ్ స్టోరీ". ఈ సక్సెస్ నేపథ్యంలో 50 కోట్ల రూపాయల బ్లాక్ బస్టర్ సెలబ్రేషన్స్ ఈవెంట్ ను హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో

కో ప్రొడ్యూసర్ ధీరజ్ మొగిలినేని మాట్లాడుతూ – మా "చెన్నై లవ్ స్టోరీ" సినిమాకు ఇంత ఘన విజయాన్ని అందించిన తెలుగు ప్రేక్షకులకు థ్యాంక్స్. మీరు థియేటర్స్ కు వెళ్లి టికెట్స్ కొని సినిమా చూడబట్టే ఈ విజయం సాధ్యమైంది. ఇలాంటి మంచి చిత్రాలను ఆదరించడం ద్వారా ఇంకా మరికొన్ని మంచి సినిమాలు వచ్చే అవకాశాన్ని కల్పించారు. మేము ముందు నుంచీ చెబుతున్నట్లే కిరణ్ అబ్బవరం గారు ఈ సినిమాకు అన్నీ తానై ముందుండి నడిపించారు. ఆయన నిజంగా బంగారం. కిరణ్ గారితో రాయలసీమ బ్యాక్ డ్రాప్ లో సినిమా నిర్మించాలని ఉంది. గౌరి ప్రియ నివి పాత్రలో జీవించింది. కలర్ ఫొటో, బేబి, చెన్నై లవ్ స్టోరీ వంటి హార్ట్ టచింగ్ ఎమోషనల్ ప్రేమకథల్ని సాయి రాజేష్ గారు మాత్రమే రాయగలరు. సినిమా నిర్మించడమే కాదు దాన్ని ఎలా ప్రేక్షకుల్లోకి తీసుకెళ్లాలో ఎస్ కేన్ కు బాగా తెలుసు. డైరెక్టర్ రవి నంబూరి రెండేళ్లు ఈ సినిమా కోసం ప్రాణం పెట్టారు. మా "చెన్నై లవ్ స్టోరీ"కి విజయాన్ని అందించిన ప్రేక్షకులకు మరోసారి థ్యాంక్స్ చెబుతున్నాం. అన్నారు.

డైరెక్టర్ రవి నంబూరి మాట్లాడుతూ – ప్రతి సినిమాకు అన్ని క్రాఫ్టుల నుంచి ఎంతో కొంత నేర్చుకుంటాం. ఈ సారి మాత్రం మా ప్రొడ్యూసర్స్ నుంచి చాలా నేర్చుకున్నాను. ఒక సినిమాను ఇంతలా ప్రమోట్ చేయడం ఇటీవల కాలంలో మా సినిమాకే జరిగింది. నా తొలి చిత్రానికి ఇంత మంచి ప్రచారం కల్పించిన మా ప్రొడ్యూసర్స్ కు థ్యాంక్స్ చెబుతున్నా. సాయి రాజేష్ గారు ఫీవర్ వల్ల ఈవెంట్ కు రాలేకపోయారు. ఆయన్ను ఈ వేదిక మీద మిస్ అవుతున్నా. మా కిరణ్ అన్న నాకు అందించిన సహకారం ఎప్పటికీ మర్చిపోలేను.



కిరణ్ గారికి, గౌరికి రెండు రోజులుగా ఫీవర్. అయినా ఈవెంట్ కు వచ్చారు. మా మూవీకి విజయాన్ని అందించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు. అన్నారు.

హీరోయిన్ శ్రీగౌరి ప్రియ మాట్లాడుతూ – ఇటీవల మిమ్మల్ని రెగ్యులర్ గా కలుస్తూనే ఉన్నాం. మా సినిమాకు ఇంతటి విజయాన్ని అందించి 50 కోట్ల రూపాయల వసూళ్ల మూవీగా మార్చినందుకు ప్రేక్షకులకు పేరు పేరునా కృతజ్ఞతలు చెబుతున్నా. కంటెంట్ బాగుంటే విజయాన్ని అందించడంలో తెలుగు ఆడియెన్స్ ముందుంటారు అని మా మూవీ సక్సెస్ తో మరోసారి ప్రూవ్ అయ్యింది. మా మూవీ రిలీజై వారం రోజులు అవుతోంది. ఈ వారం రోజుల్లో మీరు చూపించి ప్రేమాభిమానాలకు ఎప్పటికీ కృతజ్ఞతతో ఉంటాం. ఆన్ లైన్ ప్లాట్ ఫామ్స్ లో మీరు చూపిస్తున్న లవ్ ఎలా ఉందో, థియేటర్స్ విజిట్స్ లో మిమ్మల్ని పర్సనల్ గా మీట్ అయినప్పుడు కూడా అంతే ప్రేమ చూపిస్తున్నారు. ప్రేక్షకులతో మాట్లాడినప్పుడు వారు సినిమాను ఎంత బాగా ఓన్ చేసుకున్నారు అనేది తెలుస్తోంది. మా మూవీకి రిపీటెడ్ ఆడియెన్స్ వస్తుండటం సంతోషంగా ఉంది. ఒక మంచి ప్రేమ కథగా మీ అందరికీ మా మూవీ డీప్ గా కనెక్ట్ అయ్యింది. మీరు పంపుతున్న మెసేజ్ లు చదివి హ్యాపీగా ఫీలవుతున్నాం. ఈ సందర్భంగా మా టీమ్ అందరికీ శుభాకాంక్షలు చెబుతున్నా. అన్నారు.

ప్రొడ్యూసర్ ఎస్ కేఎన్ మాట్లాడుతూ – మా అందరికీ వైరల్ ఫీవర్స్ ఉన్నాయి. అందుకే మేమేం మాట్లాడినా ఇప్పుడు వైరల్ అయినట్లే. ప్రీమియర్స్ వేస్తే రనౌట్ అయిపోతాం అనుకున్నాం కానీ హాఫ్ సెంచరీ కొట్టాం. మంచి కంటెంట్ తీసిన వాళ్లు తలదించుకోవాల్సిన అవసరం రాదు అని తెలుగు ఆడియెన్స్ ప్రూవ్ చేశారు. మాకు సినిమా తప్ప మరో వ్యాపకం లేదు. ఈ మూవీ కోసం బాగా కష్టపడ్డాం. బేబి సినిమాతో మాకు సంతోషాన్ని పంచి, ఈ చిత్రానికి కథను అందించి ప్రొడ్యూస్ చేసిన మా స్నేహితుడు సాయి రాజేష్ కు థ్యాంక్స్ చెబుతున్నాం. కథ విన్నప్పటి నుంచి ఇప్పటిదాకా అదే నమ్మకంతో కిరణ్ గారు కష్టపడుతున్నారు. మేమంతా ప్రమోషన్ లో అలసిపోయినా కిరణ్ గారు, గౌరి జ్వరంతో కూడా థియేటర్స్ విజిట్స్ చేశారు. సినిమాను నమ్మితే కిరణ్ గారు సినిమాను ఎంతగా ముందుకు తీసుకెళ్తారు అనేది ఈ చిత్రం తెలియజేస్తోంది. 8 రోజుల్లోనే కిరణ్ గారి కెరీర్ లో బిగ్ హిట్ గా మా సినిమా నిలవడం సంతోషంగా ఉంది. మా మాస్ మూవీ మేకర్స్, అమృత ప్రొడక్షన్స్, ధీరజ్ కలిసి కిరణ్ గారి కెరీర్ లో బిగ్ హిట్ ను అందించాం. ఆయనకు మేము చేసిన ప్రామిస్ ను నిలబెట్టుకున్నాం. తెలుగింటి అమ్మాయి శ్రీ గౌరి మల్టీ టాలెంటెడ్. ఆమె పర్ ఫార్మెన్స్ కు మంచి ప్రశంసలు వస్తున్నాయి. ఈ సినిమాకు ఆడియెన్స్ చేసినన్ని రీల్స్ ఇటీవల మరే సినిమాకు రాలేదు. జనాల్ని మనం మెప్పించాం, థియేటర్స్ కు రప్పించాం అనే ఆనందం మా అందరిలో ఉంది. మా మూవీ మంచి రన్ తో ప్రదర్శితమవుతోంది. ఆగస్టు 15 వరకు ఇలాగే కంటిన్యూ అవుతుందని డిస్ట్రిబ్యూటర్స్ చెబుతుంటే హ్యాపీగా ఉంది. రవికి మంచి లాంఛ్ అవ్వాలని కోరుకున్నట్లే మా సినిమాకు మంచి విజయం దక్కింది. అన్నారు.

హీరో కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ – కొద్ది రోజులుగా మా కుటుంబ సభ్యుల కంటే ఎక్కువగా మన మీడియా మిత్రులను కలుస్తున్నాం. మీరు మా మూవీకి అందిస్తున్న సపోర్ట్ కు థ్యాంక్స్. మా ప్రొడ్యూసర్స్ ఎస్ కేఎన్, సాయి రాజేష్, ధీరజ్ లకు సినిమా మీద ఉన్న ప్యాషనే మమ్మల్ని డ్రైవ్ చేస్తోంది. ఇంత పెద్ద సక్సెస్ మా సినిమాకు దక్కిందంటే కారణం మా ప్రొడ్యూసర్స్. సినిమా కోసం మీరు రాజీ పడకుండా ఖర్చు పెడుతుంటారు. రీసెంట్ గా గౌరి నేను చాలా ఏరియాస్ లో థియేటర్స్ విజిట్ చేశాం. ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ చూసి హ్యాపీగా ఫీలయ్యాం. మాది ప్రేమ కథా చిత్రం కాబట్టి ఫ్యామిలీ ఆడియెన్స్ వస్తారా రారా అనే సందేహం ఉండేది. ప్రమోషన్స్ లో ఫ్యామిలీ ఆడియెన్స్ కు మా సినిమా నచ్చుతుందని మేము చెబుతూ వస్తున్నాం. మేము థియేటర్ విజిట్స్ లో చూశాం ప్రతి థియేటర్ లో ఎక్కువ సంఖ్యలో ఫ్యామిలీ ఆడియెన్స్ ఉంటున్నారు, మా సినిమాను ఎంజాయ్ చేస్తున్నారు. వీక్ డేస్ లో కూడా మీ ఆదరణ దక్కడం లేదు. డిస్ట్రిబ్యూటర్స్ కలెక్షన్స్ చాలా బాగున్నాయని చెబుతున్నారు. సినిమాకు పనిచేసిన ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండటమే నిజమైన విజయం. ఆ విజయం మా సినిమాకు దక్కింది. మా మూవీకి ప్రేక్షకులు మరింత లాంగ్ రన్ ఇవ్వబోతున్నారు. అన్నారు.

నటీనటులు – కిరణ్ అబ్బవరం, శ్రీ గౌరి ప్రియ, త్రిగుణ్, సిరి హన్మంతు, దేవిప్రసాద్, కరుణకుమార్, మహేందర్, నరేష్, పూజ, ప్రమోదిని, తదితరులు

టెక్నికల్ టీమ్

కాస్ట్యూమ్ డిజైనర్ – దేవి పర్చూరి
ఆర్ట్ – భాస్కర్ ముదావత్
ఎడిటర్ – సంతోష్ నాయుడు
డీవోపీ – విశ్వాస్ డేనియల్
లిరిక్స్ – అనంత్ శ్రీరామ్
మ్యూజిక్ డైరెక్టర్ – మణిశర్మ
ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ – విశాల దాట్ల
లైన్ ప్రొడ్యూసర్ –శ్యామ్ ప్రసాద్ మేక
పీఆర్ఓ – సురేష్ (ఎస్ కె మీడియా), వంశీ కాకా
మార్కెటింగ్ – హౌస్ ఫుల్
కో ప్రొడ్యూసర్ – ధీరజ్ మొగిలినేని
స్టోరీ – సాయి రాజేష్
నిర్మాతలు – ఎస్ కేఎన్, సాయి రాజేష్
స్క్రీన్ ప్లే, డైరెక్షన్ – రవి నంబూరి

# "క్రేజీ కల్యాణం" సినిమా రూ.100 కోట్లు వసూళ్లు చేసి చరిత్ర సృష్టించాలి - టీజర్ రిలీజ్ ఈవెంట్ లో సక్సెస్ ఫుల్ డైరెక్టర్ నందిని రెడ్డి

**జన తెలంగాణ సినిమా**

నరేష్ వీకే, అనుపమ పరమేశ్వరన్, తరుణ్ భాస్కర్, రాజ్ వెడ్స్ రాంబాయి ఫేమ్ అఖిల్ ఉడ్డెమారి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా "క్రేజీ కల్యాణం". ఈ చిత్రాన్ని యారో సినిమాస్ బ్యానర్ పై ప్రొడక్షన్ నెం. 2గా ప్యాషనేట్ ప్రొడ్యూసర్ బూసం జగన్ మోహన్ రెడ్డి నిర్మిస్తున్నారు. దర్శకుడు బద్రప్ప గాజుల రూపొందిస్తున్నారు. ఈ రోజు ఈ సినిమా టీజర్ ను సక్సెస్ ఫుల్ డైరెక్టర్ నందిని రెడ్డి చేతుల మీదుగా రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో

ఎమ్మెల్సీ, లిరిక్ రైటర్ గోరటి వెంకన్న మాట్లాడుతూ – నాకున్న పరిమితులతో చూస్తే నేను సినిమాల్లో ఎక్కువ పాటలు రాసినట్లే లెక్క. ఇది చాలా మంచి సినిమా. ఎలాంటి అశ్లీలత లేకుండా హాయిగా అందరూ చూడొచ్చు. అనుపమ చక్కగా నటించింది. ఈ సినిమాలో ఎవరూ నటించినట్లు లేదు జీవించారు. ఈ కథ చూస్తుంటే నిజ జీవితాలు చూసినట్లే అనిపిస్తోంది. టీజర్ చూశాక నాకు ఈ పాత్రల్లా వ్యవహరించే ఓ పదిమంది గుర్తుకు వచ్చారు. భద్రప్ప, జగన్మోహన్ కలిసి టాలీవుడ్ కు ఒక మంచి సినిమా ఇస్తున్నారు. ఈ సినిమాకు వేణు ఊడుగుల గారు మార్గనిర్దేశం చేస్తున్నారు. సురేష్ బొబ్బిలి గొప్పగా ట్యూన్స్ కంపోజ్ చేశాడు. జగన్మోహన్ నాది 30 ఏళ్ల స్నేహబంధం. ఈ సినిమా హిట్ అవుతుందని నాకు గట్టి నమ్మకం ఉంది. ఎంత స్థానికత ఉంటే అంత గొప్ప సినిమా అవుతుంది. ఊళ్ల ప్రేక్షకులు కూడా ఈ సినిమాను బాగా చూస్తారు. ఇది తెలంగాణ ప్రాంతం సినిమా అయినా అన్ని ప్రాంతాల ప్రజలు ఇష్టపడే సినిమా అవుతుంది. అన్నారు.

రైటర్ శ్రీనివాస రవీంద్ర మాట్లాడుతూ – డైరెక్టర్ భద్రప్ప నాకు ఈ కథ చెప్పినప్పుడు ప్రతి పాత్రలో క్రేజీనెస్ ఉందని అనిపించింది. ఆ క్రేజీనెస్ మిమ్మల్ని ఎంటర్ టైన్ చేస్తుంది, ఎమోషన్ కు గురిచేస్తుంది, ఎంగేజ్ చేస్తుంది. ఇదే ఈ మూవీకి అసలైన బలం.

డీవోపీ శ్యామ్ దూపాటి మాట్లాడుతూ – మా మూవీ టీజర్ మీకు నచ్చిందని ఆశిస్తున్నాం. టీజర్ రిలీజ్ చేయడానికి అతిథిగా వచ్చిన నందిని గారికి థ్యాంక్స్. మా మూవీ థియేటర్స్ లో మిమ్మల్ని బాగా ఎంటర్ టైన్ చేస్తుంది. అన్నారు.

నటుడు కిరీటి దామరాజు మాట్లాడుతూ – ఈ సినిమాతో ఒక టాలెంటెడ్ టెక్నీషియన్ గా మా డైరెక్టర్ భద్రప్ప టాలీవుడ్ కు రాబోతున్నారు. ఎంటర్ టైన్ మెంట్ తో పాటు ఒక మంచి మెసేజ్ తో ఆయన ఈ సినిమాను ఆసక్తికరంగా రూపొందిస్తున్నారు. అరుదుగా ఇలాంటి కథలు వస్తుంటాయి. ఈ సినిమా అవార్డ్స్ దక్కుతాయని నా నమ్మకం. అంత సాలిడ్ క్యారెక్టర్స్, సీన్స్ దర్శకుడు రాసుకున్నారు. ఈ సినిమా డెఫనెట్ గా బ్లాక్ బస్టర్ అవుతుంది. అన్నారు.

నటి మౌనిక మాట్లాడుతూ – ఈ టీమ్ తో కలిసి వర్క్ చేయడం బ్యూటిఫుల్ ఎక్సిపీరియన్స్ ఇచ్చింది. ప్రేక్షకులకు కావాల్సినంత ఎంటర్ టైన్ మెంట్ మా మూవీలో ఉంటుంది. ఈ సినిమాను థియేటర్స్ లో చూస్తూ బాగా ఎంజాయ్ చేస్తారు. అన్నారు.

మ్యూజిక్ డైరెక్టర్ సురేష్ బొబ్బిలి మాట్లాడుతూ – నందిని రెడ్డి గారి రాకతో మా ఈవెంట్ ఇంకా పెద్ద ఈవెంట్ అయ్యింది. ఇలాంటి మంచి మూవీలో నాకు అవకాశం కల్పించిన డైరెక్టర్ భద్రప్ప గారికి, ప్రొడ్యూసర్, ప్రొడ్యూసర్ జగన్మోహన్ గారికి, మా వేణు ఊడుగుల గారికి థ్యాంక్స్. ఈ చిత్రంలో మంచి మ్యూజిక్ చేసే అవకాశం కలిగింది. రాజా రాజా అనే పాట హైలైట్ గా నిలుస్తుంది. అన్నారు.

హీరో అఖిల్ రాజ్ మాట్లాడుతూ – ఈ రోజు మా మూవీ టీజర్ లాంఛ్ చేసి మమ్మల్ని ఎంకరేజ్ చేసిన నందిని రెడ్డి గారికి థ్యాంక్స్ చెబుతున్నాం. ఈ టీజర్ లాగే సినిమా కూడా మీ అందరికీ బాగా నచ్చుతుందని నమ్ముతున్నా. అనుపమ గారిని పక్కా తెలంగాణ క్యారెక్టర్ లో చూడబోతున్నారు. నరేష్ గారితో కలిసి వర్క్ చేయడం హ్యాపీగా ఉంది. ఆయనతో మరిన్ని మూవీస్ చేయాలనుకుంటున్నా. బాగా ఎంజాయ్ చేస్తూ ఈ సినిమా షూటింగ్ చేశాం. రాజు వెడ్స్ రాంబాయి కంటే ముందే ఈ సినిమాలో నన్ను తీసుకున్నారు మా



డైరెక్టర్ భద్రప్ప గారు. జగన్మోహన్ రెడ్డి గారి బ్యానర్ లో నేను చేస్తున్న రెండో చిత్రమిది. నాపై ఎంత నమ్మకం ఉంటే అనుపమ గారితో కలిసి నటించే అవకాశం కల్పించారో అర్థం చేసుకోవచ్చు. మా మూవీని మీరంతా సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నా. అన్నారు.

ప్రొడ్యూసర్ బూసం జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ – నేను నిర్మాతగా చేస్తున్న రెండో చిత్రమిది. ఫస్ట్ మూవీ అఖిల్ రాజ్ తో విందు భోజనం అని చేశాను. ఇప్పుడు క్రేజీ కల్యాణం సినిమా నిర్మిస్తున్నాను. నేను కొత్త ప్రొడ్యూసర్ ను అయినా నన్ను నమ్మి మూవీ ఒప్పుకున్న అనుపమ గారికి, వీకే నరేష్ గారికి థ్యాంక్స్. స్క్రిప్ట్ విషయంలో మొదటి నుంచి మా వేణు ఊడుగుల అన్న సహకారం అందిస్తున్నారు. వేణు అన్న నాకు 15 ఏళ్లుగా తెలుసు. వీళ్ల సపోర్ట్ వల్లే నేను ఇండస్ట్రీలోకి వచ్చానని అనిపిస్తుంటుంది. అడ్వర్టైజింగ్ రంగంలో పాతికేళ్లుగా కెరీర్ కొనసాగిస్తున్నా. ఇప్పుడు నిర్మాతగా మీ ముందుకు వస్తున్నా. సిన్సియర్ ఎఫర్ట్స్ పెట్టి ఈ సినిమా చేశాం. నా డాక్యుమెంటరీస్, యాడ్స్, సాంగ్స్ కు కలిసి భద్రప్ప పనిచేస్తూ వస్తున్నారు. ఆయనతో నాకు లాంగ్ అసోసియేషన్ ఉంది. ఈ క్రమంలో భద్రప్ప నాకు 12 కథలు చెప్పారు. ఆ కథల్లో ఇది సెలెక్ట్ చేసుకున్నాం. అయితే మిగతా కథలతో కూడా భద్రప్ప మాతో సినిమాలు చేయిస్తాడని అనిపిస్తోంది. మా సినిమాకు ఇంటి పెద్దలా నరేష్ గారు సపోర్ట్ ఇచ్చారు. అనుపమ మా సినిమాకు అందించిన సహకారం మర్చిపోలేము.

దర్శక నిర్మాత వేణు ఊడుగుల మాట్లాడుతూ – మనిషికి జీవితంలో ఏది అవసరం. మనిషి తనకు తాను గుర్తింపు పొందడమా, సమాజం చేత గుర్తింపు పొందడమా అనే తాత్విక సంఘర్షణే ఈ కథకు మూలం. ఆత్మ గౌరవం కోసం కూతురు, సమాజ గౌరవం కోసం తండ్రి ఈ ఇద్దరి సంఘర్షణ రెండు తరాల మధ్య జరిగే సంఘర్షణ కాదు, ఇది విలువల మధ్య జరిగే సంఘర్షణ. ఈ కథ సామాజిక విలువల గురించి, స్త్రీ స్వేచ్ఛ గురించి, స్త్రీ ఆత్మ గౌరవం గురించి చర్చిస్తుంది. ఈ సినిమా ఫిలం ఇండస్ట్రీలో కొత్త ఆశల్ని రేకెత్తిస్తుంది. ఇప్పుడు కాదు ఎప్పటి నుంచో జగన్ మోహన్ గారిలో మంచి సినిమాలు నిర్మించాలనే ప్యాషన్, తపన కనిపించేవి. ఈ సినిమాతో ఆయన ప్రొడ్యూసర్ గా మన ముందుకు రావడం సంతోషంగా ఉంది. భద్రప్ప ఈ సినిమాను బాగా రూపొందించాడు. అనుపమ, నరేష్ గారు లేకుంటే ఈ సినిమా లేదు. నరేష్ గారు ఫాదర్ ఆఫ్ ది ఫిలిం. అనుపమ గారిని స్క్రీన్ మీద చూసినప్పుడు ఒక వెలుగు కనిపించింది. ఈ సినిమాలోని సోల్ ను అనుపమ, నరేష్ గారు క్యారీ చేశారు. అఖిల్ కు కూడా ఈ సినిమాతో మంచి పేరొస్తుంది. అన్నారు.

డైరెక్టర్ భద్రప్ప గాజుల మాట్లాడుతూ – మన ఇండస్ట్రీ బంగారం నందిని రెడ్డి గారు మా మూవీ టీజర్ లాంఛ్ కు పిలవగానే వచ్చారు. ఆమెకు థ్యాంక్స్ చెబుతున్నాం. నందిని గారి చేతుల మీదుగా మా మూవీ టీజర్ లాంఛ్ కావడం సంతోషంగా ఉంది. చాలా క్యాజువల్ గా స్టార్ట్ అయిన చిత్రమిది. ఒక రోజు సరదాగా మా రైటర్ శ్రీనివాస రవీంద్ర గారితో ఈ కథ షేర్ చేసుకున్నాను. కథ చాలా బాగుంది సినిమా చేద్దామంటూ వేణు అన్న, జగన్మోహన్ అన్నతో చెప్పారు. అలా ఈ సినిమా జర్నీ ప్రారంభమైంది. ఈ సినిమాకు కరెక్ట్ ఆర్టిస్టులు పడితే ప్రేక్షకులకు కనెక్ట్ అవుతుందని అనుకున్నాం. అలా తండ్రి పాత్రకు మా ప్రొడ్యూసర్ అనుకున్న మొదటి పేరు నరేష్ గారిది. తర్వాత అనుపమ, తరుణ్ భాస్కర్, అఖిల్. అయితే నాకు దర్శకుడిగా మొదటి సినిమా ఇది. ఇలాంటి పేరున్న ఆర్టిస్టులు ఒప్పుకుంటారా లేదా అని సందేహించాను. కనీసం కథ చెప్పే అవకాశం ఇస్తారా లేదా అనుకున్నాను. ఒప్పుకోకున్నా కనీసం ఒక ఫొటో తీసుకోవచ్చు అనిపించింది. సింగిల్ సిట్టింగ్ లోనే వీళ్లంతా కథను ఓకే చేశారు. కథను, నన్ను నమ్మి మా ప్రొడ్యూసర్ గారు ఈ అవకాశం కల్పించారు. కొత్త దర్శకుడికి ఇంతమంది పేరున్న ఆర్టిస్టులను ఇచ్చి సినిమా చేయమనడం అంత సులువు కాదు. మనం నిజ జీవితంలో చూసే పాత్రలు, మన ఇరుగు పొరుగు వ్యక్తులను పోలిన క్యారెక్టర్స్ మా మూవీలో ఉంటాయి. మా చిత్రంలో నవ్వులతో పాటు మనసుకు హత్తుకునే ఎమోషన్స్ ఉన్నాయి. అన్నారు.

నటుడు వీకే నరేష్ మాట్లాడుతూ – టీజర్ తోనే మా సినిమా టీమ్ సిక్సర్ కొట్టారు. ఈ సినిమాలో నటించమని నన్ను మొదట సంప్రదించింది వేణు ఊడుగుల గారు. ఆ తర్వాత భద్రప్ప గారు గంటా 45 నిమిషాలు నెరేషన్ ఇచ్చారు. నేను అలా వింటూనే ఉన్నాను. 300 చిత్రాలు చేసిన అనుభవం నాది. రిఫరెన్స్ లా పెట్టుకోవాల్సిన స్క్రిప్ట్ ఇది. ఈ స్క్రిప్ట్ ను యాక్టర్స్ అందరూ రిఫరెన్స్ గా తీసుకోవాలి. ఈ సినిమాను మనం కొంచెం ఓపికగా చేయాలనే ఒకే మాట వారితో చెప్పాను. స్క్రిప్ట్ విన్న తర్వాత ఈ క్యారెక్టర్ ఎలా చేయాలి అని నాకు చెమటలు పట్టాయి. నేను ప్రతి సినిమాకు నేర్చుకునే స్టూడెంట్ ను. ఈ సినిమా నన్ను డిస్టింక్షన్ లో పాస్ చేస్తుంది. నాకే కాదు అనుపమ కూడా మంచి పేరొస్తుంది. ఈ స్క్రిప్ట్ లోనే అంత పవర్ ఉంది. మా ప్రొడ్యూసర్ కాంప్రమైజ్ కాకుండా సినిమా నిర్మించారు. ఈ చిత్రంలో రియల్ ఫన్, రియల్ లొకేషన్స్, రియల్ ఎమోషన్స్ చూస్తారు. అనుపమ ఈ సినిమాకు ఒక ల్యాంప్. మేమిద్దరం పోటీ పడి నటించాం. అఖిల్ బాగా పర్ ఫార్మ్ చేశాడు. ఇటీవల మంచి విజయాలు టాలీవుడ్ కు దక్కుతున్నాయి. ఆ క్రమంలో క్రేజీ కల్యాణం సినిమాతో మరో హిట్ ఇండస్ట్రీకి రాబోతోంది. అన్నారు.

డైరెక్టర్ నందిని రెడ్డి మాట్లాడుతూ – "క్రేజీ కల్యాణం" సినిమా టీజర్ చాలా బాగుంది. డైరెక్టర్ భద్రప్ప గారు ఎంటర్ టైనింగ్ గా మూవీ చేశారు. తరుణ్ భాస్కర్ క్యారెక్టర్ థియేటర్స్ లో పేలుతుంది. నరేష్ గారి క్యారెక్టర్ కు కూడా మంచి రెస్పాన్స్ దక్కుతుంది. అనుపమా మళ్లీ కామెడీ జానర్ లో క్యారెక్టర్ చేయడం హ్యాపీగా ఉంది. టీజర్ చూస్తే మూవీలో కావాల్సినంత వినోదం ఉంటుందని అనిపిస్తోంది. థియేటర్స్ లో విజిల్స్ వేసి ఎంజాయ్ చేసే సినిమా అని తెలుస్తోంది. కొత్త డైరెక్టర్ చేసినట్లు కాకుండా ఎక్స్పీరియన్స్ డైరెక్టర్ లా భద్రప్ప గారు ఇంప్రెషన్ క్రియేట్ చేస్తున్నారు. మా బ్రదర్ జగన్మోహన్ రెడ్డి గారు ఈ సినిమాతో హిట్ కొట్టాలి. ఈ సినిమా 100 కోట్ల రూపాయల వసూళ్లు చేసి హిస్టరీ క్రియేట్ చేయాలని కోరుకుంటున్నా. అన్నారు.

హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ మాట్లాడుతూ – ఇది క్రేజీ కల్యాణం సినిమా కాబట్టి క్రేజీగా చాలా మాట్లాడుకోవచ్చు. ఇది స్మాల్ అండ్ స్వీట్ ఫిలిం. ఈ కథ చెప్పేందుకు భద్రప్ప వచ్చినప్పుడు చాలా ఇన్నోసెంట్ గా కనిపించారు. రెండున్నర గంటలు కథ చెప్పారు. ఆయన ఇచ్చిన నెరేషన్ లో హిలేరియస్ సీన్స్, ఎమోషనల్ సీన్స్ ఉన్నాయి. ఈ కథ వింటూ నవ్వీ నవ్వీ కడుపు నొప్పి వచ్చింది. కథ విన్నాక భద్రప్ప ఈ సినిమా నేను చేస్తాను, నువ్వు చెప్పింది చెప్పినట్లు తీస్తే ఈ సినిమా హిట్ అవుతుంది అని చెప్పాను. ఈ క్యారెక్టర్ తో పాటు మొత్తం స్క్రిప్ట్ నాకు బాగా నచ్చింది. ఈ సినిమా క్యూట్ గా, హిలేరియస్ గా, రిలేటబుల్ గా ఉంటుంది. డైరెక్టర్ ఇచ్చిన నెరేషన్ ను నమ్మి నేను ఈ సినిమా చేశాను. ఈ సినిమా షూటింగ్ కంప్లీట్ అయ్యింది. డబ్బింగ్ కూడా పూర్తి చేశాను. ఫిలింమేకింగ్ లో ఒక కొత్త దర్శకుడు భద్రప్ప చూపించిన ప్రతిభకు గర్వపడుతున్నా. ఆయన తొలి చిత్ర దర్శకుడు అని ఎవరూ అనుకోరు. నేను చెప్పిందే రూపొందించాలని ఆయన అనుకోరు. మేము ఎన్నో సీన్స్ కు డిస్కస్ చేసుకుని చేశాం. మన సూచనలకు విలువ ఇస్తారు. నిర్మాత జగన్మోహన్ గారు కూడా ఎవరేం చెప్పినా అది సినిమా మంచి కోసమే కదా అని అనుకుంటారు. నరేష్ గారితో నేను చేస్తున్న మూడో చిత్రమిది. అఖిల్ రాజ్ చాలా మంచి పర్ ఫార్మర్. ఇలాంటి మంచి చిత్రానికి మీరంతా సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నా. అన్నారు.

నటీనటులు – నరేష్ వీకే, అనుపమ పరమేశ్వరన్, తరుణ్ భాస్కర్, అఖిల్ ఉడ్డెమారి, తదితరులు

టెక్నికల్ టీమ్

---

కాస్ట్యూమ్ డిజైనర్ – జె.గాయత్రి దేవి
ఆర్ట్ డైరెక్టర్ – సాయి కదిర
ప్రొడక్షన్ డిజైనర్ – శ్రీపాల్ మాచర్ల
ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ – అఖిల్ సాయి శ్రీమూర్తి
కొరియోగ్రాఫర్ – ఈశ్వర్ పెంటి
యాక్షన్ – డ్రాగన్ ప్రకాష్
లిరిక్స్ – గోరటి వెంకన్న, చైతన్య ప్రసాద్, కాసర్ల శ్యామ్
ఎడిటర్ – శ్రావణ్ కటికనేని
డీవోపీ – శ్యామ్ దూపాటి
మ్యూజిక్ – సురేష్ బొబ్బిలి
స్క్రీన్ ప్లే – శ్రీనివాస రవీంద్ర (ఎంఎస్ఆర్)
పీఆర్ఓ – సురేష్ (ఎస్ కె మీడియా)
ప్రొడ్యూసర్ – బూసం జగన్ మోహన్ రెడ్డి
స్టోరీ, స్క్రీన్ ప్లే , డైలాగ్స్, డైరెక్షన్ – బద్రప్ప గాజుల

Published at H.NO. 1-107/3, PALAKURTHIVILLAGE, RAMAGUNDAM DIST, KARIMNAGAR TELANGANA Editor: R. CHAITANYA, RNI NO. TELTEL/2014/61071 Cell: 9701676775